నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

ఆదివారం 10 డిసెంబర్ 2023 : పేజీలు 12

## ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు

**వేంపల్లె మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ సతీమణి, సాక్షి దినపత్రిక, టీవీ ఛానెల్ ఛైర్మన్ వైఎస్ భారతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఆమె జన్మదినం సందర్భంగా విజయవాడ తాడేపల్లిలోని వైకాపా సెంట్రల్ పార్టీ కార్యాలయంలో వేంపల్లె మండల ఎంపిటిసి బి.భారతీ, ఏపిఎండిసి రాష్ట్ర డైరెక్టర్ ఇఎస్.సల్మా



ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ భారతి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ దేవళ్ల రేవతి, విజయవాడ సెంట్రల్ జనరల్ సెక్రటరీ త్రివేణి, సెంట్రల్ లీడర్ వరలక్ష్మి, శ్రీదేవి, అనసూయలతో కలిసి సిఎం సతీమణి వైఎస్ భారతిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా ఆమె సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## మురుగునీటి శుద్ధిచేసే వాహనముల పంపిణీ

**కడప బ్యూరో మేజర్ న్యూస్:** కడప జిల్లాలోని స్వచ్ఛత ఉద్యమి యోజన పథకములో భాగముగా కడప మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలో పని చేయుచున్న సఫాయి కర్మచారులకు వారి జీవనోపాధి కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు యస్.సి కార్పోరేషన్, కడప జిల్లాకు స్వచ్ఛత ఉద్యమి యోజన పథకము ద్వారా రూ. 2.53 కోట్ల విలువ చేయు 8 మురుగునీటి శుద్ధి వాహనములను మంజూరు చేయడము జరిగినది. మంజూరుచేసిన వాహనములను ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డివారి చేతులమీదుగా ఈరోజు అనగా శనివారం 9.12.2023వ తేదీన కడప జిల్లా పరిషత్ ఆవరణలో పంపిణీ చేయడం జరిగినది. ఒక్కొక్క మురుగునీటి శుద్ధివాహనము విలువ రూ. 31.67 లక్షలు. అందులో ప్రభుత్వము సబ్సీడీ రూ. 15.06లక్షలను లబ్ధిదారుడు వాయిదా రూపములో కార్యనిర్వాహక సంచాలకులు, యస్.సి కార్పోరేషన్, కడప జిల్లా వారికి కంతులు చెల్లించవలెను. మొత్తంగా లబ్ధిదారుడు 72 వాయిదాలలో ఈ మొత్తమును చెల్లించవలెను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్, కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ హెచి. వెంకట సుబ్బరావ్య, ఎస్సి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం. శ్రీనివాసులు నగర డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, కార్పొరేటర్ షేక్ మగమ్మద్ షఫీ, నాయకులు జమాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## రాజంపేట ఎమ్మెల్యే టికెట్... మదన్ కా.. మేడా కా..?





-రాజంపేట నియోజకవర్గంలోని పలువురిలోనూ ప్రశ్నార్థకంగా మారిన ఎమ్మెల్యే టికెట్.

-నాకే అంటే నాకే అంటూ చెప్పుకుంటున్న ఒకరినొకరు..

-వేచి చూడాల్సిందే అంటున్న ఇరు వర్గాల నాయకులు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాజంపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ పై హెూరాహెూరీ గాచర్చలు జరుగుతూనే ఉన్నాయి. ఎమ్మెల్యే మేడ వెంకట మల్లి కార్జున్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించడమే కాకుండా అర్హులైన వారికి కచ్చితంగా ప్రతి పథకం అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లకు తెలుపుతూ ముందుకు సాగుతున్నారు. కానీ 2024 సంబంధించిన రాజంపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ తమకే వస్తుందని ఆశా భావంతోనే తమ పని తాము చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు అందిన సమాచారం. కానీ అదే రాజంపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ కోసం రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలానికి చెందిన మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గాలివీటి విశ్వనాథరెడ్డి మనవడు అంతేకాకుండా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి స్వయానా మేనల్లుడు కావడంతో టికెట్ తమకే కావాలంటూ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే టికెట్ పై క్లారిటీ ఇచ్చేసారని కూడా యువ నాయకుడు గాలివీటి విజయసాగర్ రెడ్డి అలియాస్ మదన్ రెడ్డి కి సంబంధించిన వర్గం నాయకులు పలుచోట్ల ప్రచారాలు చేసుకొంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఎమ్మెల్యే మేడ మల్లికార్జున్ రెడ్డి ప్రచారం చేసుకొంటూ వెళుతుండగా మరోవైపు నియోజకవర్గంలోని వీరబల్లి సుండుపల్లి రాజంపేట ఒంటిమిట్ట నందలూరు సిద్ధవటం మండలాలలో నాయకులు కార్యకర్తలు ను కలిసి అక్కడక్కడా సమావేశాలు ఏర్పాటు చేయడం గుళ్ళు గోపురాలకు చందాలు ఇవ్వడం మండలాల్లో నిర్వహించే కార్యక్రమాలకు హాజరు కావడం వంటి చేస్తూ టికెట్ 100% తమకే వస్తుందని మిగతా 2లో

## జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నాం..!

- జెడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి

- వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వ సభ్య సమావేశం

-వైఎస్ఆర్ జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, అరటి పంటకు పరిహారం ఇవ్వాలని, ఉపాధి హామీ పనుల్లో.. గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను చేపట్టాలనే ఏకగ్రీవ తీర్మానం

**కడప, మేజర్ న్యూస్ :** అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ కృషి ఫలితంగా వైఎస్ఆర్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తోందని. చెప్పడానికి గర్విస్తున్నామని జెడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి. ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, ఎమ్మెల్సీలు రాంగోపాల్ రెడ్డి,



రమేష్ యాదవ్, కమలాపురం, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు పి. రవీంద్రనాథ్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ఆర్టీసీ ఛైర్మన్ ఈ. మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్, రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఛైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీఎలు, వివిధశాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో తొలుత జెడ్పీఛైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజాపరిషత్ అధికార మిగతా 2లో

### రూ.3.50 కోట్లతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డిఎస్పి నూతన కార్యాలయ

## అధునాతన భవన నిర్మాణాలు పూర్తి

-11న ప్రారంభానికి చర్యలు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం లోనూ, జిల్లా, డివిజన్ స్థాయి కార్యాలయాలకు స్థలాల కేటాయింపు, అధునాతన భవనాల నిర్మాణంలోనూ మరీ




ముఖ్యంగా శాంతి భద్రతల పరిరక్షణ, రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిలు తీసుకుంటున్నచొరవ సత్ఫలితాల దిశగా అడుగులు పడుతున్నాయి. జిల్లా కేంద్రం కాకమునుపే రాయచోటిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, డిఎస్పి కార్యాలయాలను మంజూరు చేయించారు. రాయచోటి పట్టణప్రాంతంలో జనాభా విస్తరిస్తున్న దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు అనుగుణంగా పోలీస్ కార్యాలయాల మిగతా 2లో

## వక్ఫ్‌బోర్డు ఆస్తులు కాపాడండి



కడప బ్యూరో మేజర్ న్యూస్: కలెక్టర్కు ఇచ్చిన స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు అర్జీ మేరకు కడప నగరంలోని జనతా మెడికల్స్ ఎదురుగా ఉన్న వాక్ఫ ఆస్తులను అన్యాక్రాంతం చేసిన వారి పైన, చర్యలు తీసుకోవాలి, మరి అలాగే వీరాస్వామి మండి వీధి ఎస్ ఎఫ్ ఎస్ వీధి కోట్లాది విలువైన వాక్ఫ అస్తులను కాపాడాలని జిల్లా కలెక్టర్, ఇన్స్పెక్టర్ వాసీమ్ అక్రమ్ ఫిర్యాదు చేయడం మైనార్టీ రైట్స్ ఫోరం మరియు ప్రజా సంఘాలు వివిధ పార్టీల బృందము ఆస్తులో పర్యటన చేయడం జరిగింది, సదరు వాక్ఫ ఆస్తుల మీద బిల్డింగ్స్ కట్టివున్న వాటిని వాక్ఫ బోర్డు లో తీస్కోని, రీ సర్వే చేసి వాటిని ముస్లిం జాతికి ఉపయోగపడేల, నీరు పేదలకు, అనాధలకు నిరాశ్రయులకు ఉపయోగపడేలా అని షైక్ దస్తగిరి, అధికారికి విన్నవించడం జరిగింది. నగరంలో జిల్లాలో ఆస్తులు అధిక శాతం వివిధ రాజకీయ పార్టీలలో ఉండే ముస్లిం నాయకుల చేతిలో వారి కబంధహస్తాలలో ఉన్నాయి. గడ్డం, టోపీలు, పెట్టి నిరుపేదల ఆస్తులను చెడి చప్పుడు కాకుండా ఆక్రమించుకొని రూములు బిల్డింగులు కట్టుతున్న వారి పైన చర్యలు తీసుకోవాలి. నిరుపేదలకు, అనాధలకు వితంతువులకు, న్యాయం జరగడం లేదు. అని తెలియజేయడం జరిగింది.దానికి జిల్లా వర్ఫ్ బోర్డ్ అధికారి వసీం సానుకూలంగా స్పందించి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ రైట్స్ ఫోరం.రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి. ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాకీర్ మూలాన , యునైటెడ్ ఫ్రంట్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ఖాన్, ఎస్‌డిపిఐ జిల్లా అధ్యక్షులు షేక్ చాంద్ భాషా, సమీర్య బిర్జి సాధన కన్వీనర్ హమీద్, ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కరీముల్లా, అన్వర్, జహీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## తిరుమల మహా పాదయాత్రకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మేడా



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** బిఅన్నమయ్య జిల్లా రాజంపేట మండలం హస్తవరం చెర్లోపల్లి కోదండ రామాలయం నుంచి దేవరకొండ భానుమూర్తి శర్మ ఆధ్వర్యంలో చేపట్టిన తిరుమల మహా పాదయాత్ర ఈరోజు వైభవంగా జరిగింది. పాదయాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి చెర్లోపల్లి కోదండరామస్వామి ఆలయంలో సీతామహాలక్ష్మి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున పద కవితా పితామహుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పరమ భక్తుడు అన్నమయ్య తిరుమలకు నడిచి వెళ్లిన మార్గాన తిరుమలకు వెళ్లేందుకు పాదయాత్రగా బయలుదేరారు. పాదయాత్రగా బయలుదేరిన పాదయాత్ర నిర్వాహకులు భానుమూర్తి స్వామికి ఎమ్మెల్యే శ్రీ మేద వెంకట మల్లికార్జున రెడ్డి ఘన స్వాగతం పలికి పాదయాత్ర భక్తులకు రాజంపేట మండలం ఊటుకూరు సమీపంలోని అశోక గార్డెన్స్ కళ్యాణ్ మండపంలో అల్పాహార విందును ఏర్పాటు చేసి పాదయాత్ర భక్తులకు స్వయంగా వడ్డించి వారి ఆకలి దప్పులను తీర్చారుబిలిఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట మండల వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ నేత్రాలయచే ఉచిత సేవలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లె మండలంలో శనివారం సాయంత్రం ముక్కావారిపల్లి తిరుపతి తిరుమల దేవస్థానం కళ్యాణమండపంలో



ప్రీమీయం హొండా మేనేజింగ్ డైరెక్టర్ మల్లు ప్రసాద్ రెడ్డి తండ్రి మల్లు వెంకట సుబ్బారెడ్డి జ్ఞాపకర్తంగా శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారిచే డిసెంబర్ 10,23 ఆదివారం నుంచి డిసెంబర్ 16,23 శనివారం వరకు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉచిత కంటి పొర చికిత్స శిబిరంలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, ఉప మండలాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజా రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నాం..!

**(మొదటి పేజీ తరువాయి)** యంత్రాంగం, ప్రజాపరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతి నిధుల సమన్వయంతో సమిష్టి కృషితో ముందుకెళుతున్నామన్నారు. అన్నమయ్య జిల్లాలో శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్నిరకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ.. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని... పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలపై అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పలువురు జడ్పిటిసి, ఎంపిటిసిలు లేవనెత్తిన పలు అంశాలకు జేసీ విపులంగా వివరించారు. జిల్లా.అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తోపాటు పలువురు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో కరువు మండలాలను ఎంపిక చేసే విషయంలో ఈ విధమైన ప్రమాణికాల ఆధారంగా సర్వే చేపట్టారో వివరించాలని కోరడంతో జిల్లా వ్యవసాయ శాఖాధికారి క్షుణ్ణంగా వివరించారు.జెడ్పి సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబందించిన అక్షన్ టేకన్ రిపోర్ట్ ను జెడ్పి చైర్మన్ సభాముఖంగా చదివి వినిపించారు.

## అధునాతన భవన నిర్మాణాలు పూర్తి




**మొదటి పేజీ తరువాయి)** ఏర్పాట్లపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారు. ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి ,పట్టుదలతో రాయచోటి నియోజక వర్గ ప్రజల కలలు నెరవేరుతున్నాయి. ప్రజలకు మరింత చేరువగా పోలీసు సేవలను అందించేందుకు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి చొరవతో రాయచోటి పట్టణంలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ భవన నిర్మాణానికి కు రూ.2 కోట్లు, డి ఎస్ పి కార్యాలయ భవన నిర్మాణానికి రూ 1.50 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ను పట్టణంలోని చిత్తూరు మార్గంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఎస్ టి కాలనీ వద్ద 1.14 ఎకరాల విస్తీర్ణంలోనూ, డిఎస్పి కార్యాలయాన్ని కడప రహదారి మార్గంలో ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా 1.50 ఎకరాల విస్తీరణంలో అత్యంత సుందరంగా నిర్మాణాలను, శర వేగంగా భవన నిర్మాణాలను నిర్మింపచేసారు. సదరు భవనాలను ఈ నెల11న ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి.

**ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటుతో**

ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఏర్పాటుతో పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు దోహదపడుతోంది. రోజు రోజుకు విస్తరిస్తున్న పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇక్కడ స్టాఫ్ వివరాలు: ఎస్ ఐ: 1, ఏ ఎస్ ఐ:1, హెడ్ కానిస్టేబుళ్లు:4, కానిస్టేబుళ్లు: 10, హెూమ్ గార్డ్స్: 5, త్వరలో సి.ఐ స్థాయి అధికారిణి ఏర్పాటుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే రాయచోటిలో ట్రాఫిక్ పోలీసు స్టేషన్, డిఎస్పి కార్యాలయాలను ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించారు. ఆయాశాఖల సేవలు అందుబాటులో ఉన్న భవనాలను ఉపయోగించుకుని విధులను నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం భవనాల నిర్మాణాలు పూర్తి అయిప్రారంభానికిసిద్ధం అవ్వడంపై నియోజక వర్గ ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుచున్నాయి. రాయచోటి నియోజక వర్గ ప్రజలతో పాటు పీలేరు, నియోజక వర్గాల ప్రజలకు, రాజంపేట నియోజక వర్గంలోని సుండుపల్లె, వీరబల్లె మండలాల ప్రజలుకు డిఎస్పి కార్యాలయం సౌకర్యంగా ఉంటోంది. ఇందుకు నిధులు మంజూరు చేసిన సీఎం జగన్, సహకరించిన ఎంపీ మిథున్ రెడ్డి, అన్నీ తానై వ్యవహరించిన ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషి పట్ల నియోజక వర్గ ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ ప్రత్యేకకృతజ్ఞతలు తెలుపుచున్నారు.

## రాజంపేట వైసిపి టికెట్ మదన్ కా ..మేడా ..కా?

**(మొదటి పేజీ తరువాయి)**తప్పకుండా అందరూ తమకే మద్దతు ఇవ్వాలని అక్కడి నాయకులు కార్యకర్తలను ఆకట్టుకునే కార్యక్రమంలో మదన్ రెడ్డి నిత్యం కృషి చేస్తున్నారని తన వర్గం నాయకులు కార్యకర్తలు నుండి అందిన సమాచారం. మదన్ రెడ్డికి రాజంపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ముఖ్యమంత్రి దృష్టికి మంత్రి, ఎంపీ లు తీసుకెళ్లినట్లు పలువురు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా రాజంపేట వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే టికెట్ ఎవరికన్నది టికెట్లు ఖరారు చేసేంతవరకు నమ్మశక్యం కాని విషయమని కొందరు రాజకీయ అనుగుణలు చెప్పుకుంటున్నారు జగన్మోహన్ రెడ్డి అంత ఆశ మాసి కాదని ఎవరికి టికెట్ ఇవ్వాలి ఎవరికి టికెట్ ఇవ్వకూడదు ఎవరు ఎలాంటి వారు అని పసిగట్టే ఒక కంప్యూటర్ మైండ్ గల ఒక శక్తి లాంటి వారని .. టికెట్ ఇచ్చే అంతవరకు ఎవరైనా వేచి చూడాల్సిందేనని పలువురు భావిస్తున్నారు.

**CHANGE OF NAME**

SMT. PALAPA HYMAVATHI, W/O. CHALLA JAYASIMHA PRASAD, residing at D.No.23/B, Ramakrishna Puram, Madhavaram-1, Peddapalle, Madhavaram (P), Sidhout, YS.R. District-516247, A.P., and her name has been changed to SMT. PALAPA HYMAVATHI, W/O. CHALLA JAYASIMHA PRASAD (New Name) previously called SMT. PALAPA VENKATA LAKSHUMMA, W/O. CHALLA JAYASIMHA PRASAD (Old Name).

## సీఆర్పిఎఫ్ క్యాంపస్‌లో షాపుల నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం

**కలికిరి మేజర్ న్యూస్ :** కలికిరి సిఆర్పిఎఫ్ క్యాంపస్ లో అద్దెకు షాపుల నిర్వహణకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిఆర్పిఎఫ్ డిప్యూటీ కమాండెంట్ సంజయ్ ఓరా తెలిపారు. క్యాంపస్ నందు టైలరింగ్ షాప్ నిర్వహణ మరియు జవాన్ల యూనిఫామ్ ల విక్రయ దుకాణం, కూరగాయలు మరియు పండ్ల దుకాణం, చెప్పులు కుట్టే దుకాణం మరియు బేకరీ షాప్, స్వీట్ స్టాల్స్, కూల్ డ్రింక్స్ దుకాణం, క్యాంటీన్ షాపుల నిర్వహణ కొరకు అద్దెకు రూములను ఇస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం రూములకు అద్దె మరియు విద్యుత్ ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.అదేవిధంగా కొంత బిల్డింగ్ ఫండ్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అవసరమైన వారు తమ లిఖిత పూర్వక అంగీకారంతో పాటు వారి ఐడి ప్రూఫ్ ను జత పరిచి ఈ నెల 15లోపు కార్యాలయానికి పోస్ట్ ద్వారా లేదా కంట్రోల్ రూమ్ దగ్గర ఉంచిన డ్రాప్ బాక్స్ లో వేయవచ్చునని తెలిపారు.ఏదైన వివరాలకు కంట్రోల్ రూమ్ నెం. 9391762410ని సంప్రదించాలని డిప్యూటీ కమాండెంట్ సంజయ్ ఓరా తెలిపారు.

శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం
ముద్దనూరురోడ్డు, పులివెందుల టౌన్
కడప జిల్లా

**e-Procurement Tender**

**NIT NO.P1/COE/23/223/2023-1 Dt:13.10.2023**

దేవాలయ పునఃనిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కొరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు
ధర్మకర్త

## ఉద్యోగం పేరిట ఘరానా మోసం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణం ఉంగరాల నగర్ లో నివసిస్తున్న బాల సుబ్రహ్మణ్యం వద్ద అతని కూతురుకి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి, విజయ నగరానికి చెందిన రాజేష్ 36 లక్షలు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని, రైల్వే కోడూరు ఎస్సై డాక్టర్ నాయక్ అరెస్టు చేసినామని తెలిపారు. ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో శనివారం మాట్లాడుతూ ఉంగరాల నగర్ లో నివసిస్తున్న బాలసుబ్రమణ్యం వద్ద డబ్బులు ఉద్యోగం ఇప్పిస్తానని తీసుకొని రాజేష్ స్పందించిక పోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో బాదితులు పిర్యాదు చేయడంతో, ఎస్సై స్పందించి రాజేష్ ను అరెస్టు చేసినట్లు నాయక్ తెలిపారు. నిందితుడిని విచారణ జరిపి , డబ్బులు వెనక్కు తీసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

## వైయస్ భారతమ్మకి పుట్టినరోజు శుభాకాంక్షలు

### -స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి





**పులివెందుల మేజర్ న్యూస్:** అన్ని రంగాలలో వైయస్ భారతమ్మ విజయం సాధించారని స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతమ్మ పుట్టినరోజును పురస్కరించుకొని ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రముఖ వైద్యులకు కూతురుగా, గొప్పింటి కోడలిగా, పిల్లలను విద్యావంతులను చేయడంలో తల్లిగా, వివిధ పరిశ్రమ రంగాలను విజయాల బాటలో నడిపించడంలోనూ, పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించడంలో, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జగన్మోహన్ రెడ్డికి వెన్నంటి నిలుస్తున్న మహిళగా పేరొందుతున్నారని అందరికి ఆదర్శంగా నిలుస్తున్న భారతమ్మ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకొని ఎంతోమంది పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు.

## ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్లో కమర్షియల్ క్లర్క్‌ను నియమించాలి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ లో రిజర్వేషన్ చేసుకునే ప్రయాణీకుల కోసం కమర్షియల్ క్లర్క్ ను ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు ప్రజలు రైల్వే డివిజన్ బోర్డు మెంబరు షమీర్ బాషను కోరారు. ఇటీవల తనిఖీ కి ఆయన వచ్చిన సమయంలో స్టేషన్ కి రిజర్వేషన్ చేయించుకోవడానికి పట్టణ ప్రజలు ఒకప్పుడు యర్రగుంట్ల కి వెళ్లాల్సి వచ్చేదని, కాని ఇప్పుడు ప్రొద్దుటూరులో అందుబాటులో ఉండటం ఇక్కడి ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉందని ప్రజలు తెలిపారు. ప్రస్తుతం ఈ స్టేషన్ లో స్టేషన్ మాస్టర్ రిజర్వేషన్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని, కాని కొన్ని సమయాలలో వాళ్లకున్న ఆపరేటింగ్ కారణాల వల్ల అందుబాటులో ఉండటం లేదని, కనుక ఒక కమర్షియల్ క్లర్క్ ను ఇక్కడ పోస్టు చేయాలని కోరారు. డిఆర్ఎం ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసికొని వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ క్లర్క్ జనార్ధన్, స్టేషన్ మాస్టర్ భాను ప్రకాష్, డిఆర్యూసిసి మెంబర్ మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మరుగుదొడ్లు ప్రహరీ నిర్మించిన తర్వాతే రోడ్డు విస్తరణ చేయాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక,జడ్పీ ఉన్నత పాఠశాలల ఆవరణంలోని ప్రహరీ గోడ, మరుగుదొడ్లను ఏర్పాటు చేసిన తర్వాతనే జడ్పీ హైస్కూల్ ప్రహరీని పడగొట్టాలని ఆదివారం స్థానిక శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డికి పాఠశాల ఉపాధ్యాయులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వేంపల్లి రాయచోటి ప్రధాన రహదారి విస్తీర్ణంలో భాగంగా జడ్పీ పాఠశాల ప్రహరిని పగలకొట్టెందుకు అధికారుల సిద్ధంగా ఉన్నారని అయితే దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడతారని వారు పేర్కొన్నారు. 287 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో టీవీ,కంప్యూటర్ సహా ఇతర విలువైన వస్తువులు ఉన్న కారణంగా ప్రహరీ లేకపోతే వాటిని రక్షించడం కష్టమని, అందుకోసం తొలుత మరుగుదొడ్లను,ప్రహరీ గోడను నిర్మించి ఆ తర్వాత ప్రస్తుతం ఉన్న వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని లేదా త్వరతి గతిన విస్తరణ పనులు పూర్తి చేయాలంటూ ఉపధ్యాయులు వేంకటేశ్వర్లు, వేమిరెడ్డి సుబ్బారెడ్డి, రెడ్డెన్న,స్కూల్ కమిటీ సభ్యులు ముబారక్, రవిశంకర్,ఛాన్ బాషాలతో కలిసి శనివారం ఉదయం ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందించారు. కాగా సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



## చిట్వేలిలో నిండుకుండల్లా తలపిస్తున్న చెరువులు కుంటలు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలోని చెరువులు కుంటలు నిండుకుండలను తలపిస్తూ రైతాంగాన్ని ఉత్సాహపరిస్తూ ఉన్నాయి రైతులు చెరువుల నిండిన ఆనందంలో ఏరువాక ప్రారంభమైందని చెప్పవచ్చు .రైతులు చెరువుల కింద పంటలు వేయడానికి మండలంలో సమయతమవుతున్నారు. జిల్లాలోని ముఖ్యమైన చెరువుగా ప్రసిద్ధిగాంచిన ఎల్లమ్మరాజు ఆయకట్టు కింద కొన్ని గ్రామాల భూములను సాగుబడులోకి తీసుకు వస్తారు ఇరిగేషన్ శాఖావారు చేయవలసిన కాలువల మరమ్మత్తుల పనులు వారికి తీవ్ర ఆటంకంగా పరిమళించింది .ఇటీవల కాలంలో సాగునీటి శాఖ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చిట్వేలి మండలంలో చేపట్టకపోవడం తో రైతులు ఒక ఒక యూనిట్ గా ఏర్పడి కాలువలు మరమ్మత్తులు చేసుకోవలసిన దుస్థితి ఏర్పడినది .అలాగే నాగవరము నగిరిపాడు రాజు గుంట మాలే మారుపురము దేవ మాచుపల్లి అలుగు వంక మైలపల్లి అన్ని చెరువులు నిండుకుండలను తలపిస్తున్నాయి ఇప్పటికైనా సాగునీటి శాఖావారి స్పందించి రైతుల అభివృద్ధి కోసం పాటుపడే విధంగా చెరువు కింద ఉన్న కాలువలను మరమ్మత్తులు చేసి కూడిక తీయవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం కూడా



రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉంది రైతే రాజు అనేది వాస్తవం కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేసుకుంటూ పోతే ఆహారం లభ్యం కాదు. ఎన్ని కంప్యూటర్లు ఉన్న రైతును రైతుగానే చూడాలి రైతుకు కావలసిన ఆర్థిక సహకారము తో పాటు నాణ్యమైన విత్తనాలు ఎరువులు ముందులు అందుబాటులోకి తీసుకురావాలి అప్పుడు రైతు కచ్చితంగా పంటలను సాగు చేసే దానికి మక్కువ చూపుతాడు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు రైతులకు కల్పించాలి.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### -బి. కొత్తకోటలో టీడీపీ, జనసేన పార్టీ ముస్లిం మైనార్టీల అవగాహన సదస్సు...

**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ గతంలో ముస్లిం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేసిందని రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, తంబళ్లపల్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలో తంబళ్లపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, ముస్లిం మైనార్టీల అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకాలు, దౌర్జన్యాలు, దాడులు ఎక్కువయ్యాయని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కేసును నమోదు చేసి రాజమండ్రి జైల్లో పంపించడం దారుణం అన్నారు. వైసీపీ పాలనలో ముస్లిం మైనార్టీల కు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును మరోసారి గెలిపించుకోవాలని కోరారు. రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా, మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీలపై దాడులు చేయడం బాధాకరమన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువులు ఆకాశాన్నంటాయని మండిపడ్డారు. టీడీపీ అధికారం వస్తేనే ముస్లిం మైనార్టీలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి



ముక్తియార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, నూర్ భాషా సంఘం అధ్యక్షులు షేక్ షావలి, రాజంపేట పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు హుస్సేన్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు రియాజ్ అలీ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ సమీవుల్లా, నియోజకవర్గ ఫోల్ కోఆర్డినేటర్, మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, మాజీ ఎంపీటీసీ సిద్ధప్ప నాయుడు, టీడీపీ నాయకులు కనకంటి ప్రసాద్, మొటుకు శివ, శివానంద, ఫక్రుద్దీన్, రాజా చాకన, కుడుం రంజిత్ కుమార్, దేవుడు నాగరాజు, ఫాజిల్, కుడుం శరత్ కుమార్, ఆనంద్, గోపి, నారా ఫౌండేషన్ అధ్యక్షుడు షేక్ లతీఫ్, మైనార్టీ నాయకులు నాసిర్, బషీర్ ఖాన్, ఇమాం సాబ్, ఎల్ఐ షఫీ, మస్తాన్ వల్లి, జనసేన నాయకులు షాకీర్, ఖలీల్, దేవేంద్ర, ముద్దసాని నాగరాజు, సయ్యద్ బాషా, బావాజాన్, తెలుగుదేశం, జనసేన పార్టీ, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బలజసంఘీయుల వనభోజన కార్యక్రమం

**దువ్వూరు, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని దువ్వూరు మండలం పాత దువ్వూరు కోదండ రామాలయంలో బలిజసంఘం ఆధ్వర్యంలో వేడుకగా బలిజ సంఘీయుల ఆత్మీయ సమ్మేళన వనబోజన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నాయకులు పీవీఎస్ మూర్తి, ఆమంచి రాజేంద్ర, గురుమోహన్, మాచనూరు చంద్ర, మాచనూరు సుబ్బరాయుడు, నారాయణ స్వామి, సమతం రాము,కోటా శ్రీదేవి. చెంగారి శివప్రసాద్, రామసుబ్బయ్య, కడప రమణయ్య,ముగ్గురాల్ల అమరప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ కులస్తులందరూ ఐకమత్యంతో ఉండాలని, ఒకరికొకరు సహాయ పడాలని, రాజకీయాలు వేరైనా, రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందరూ ఒకరికొకరు మాట్లాడుకుని ఆప్యాయంగా అనురాగంగా ఉండాలని వారు తెలిపారు.వీరికి పాశం లక్ష్మీనరసయ్య, పాశం మోహన్,పాపినేని రాంమోహన్, అందే శ్రీనివాసులు, కోనేటి హరీష్, అర్థాకుల భరత్ శాలువాలతో సత్కరించారు. అనంతరం అందరు కలిసి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.




## లింగాల నుండి తిరుమలకు భక్తుల పాదయాత్ర

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల గ్రామం నుండి శనివారం పాదయాత్ర గా సుమారు 50 మంది భక్తులు తిరుమల పాదయాత్రగా వెళ్లడం జరిగిందన్నారు. ఈ పాదయాత్ర బృదం ఆర్గనైజర్ ఏ.శివరమకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ పాదయాత్ర తో 13 వ సారి పాదయాత్రగా వెళ్తున్నామన్నారు. శనివారం బయలుదేరి 14వ తేదీ గురువారం తిరుమల కొండమీదికి పోతామన్నారు.వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని వెంకటేశ్వర స్వామిని సన్నిధి లోవేడు కోని వస్తామన్నారు. పాదయాత్రకు వెళ్లిన ప్రతిసారి ప్రతి సంవత్సరం దారివెంబడి వారికి ఎలాంటి వసతులు అవసరం అయినా అన్ని సమాకు రుస్తూ ముందుకు నడిపించడంజరిగిందన్నారు.



# సోనియాగాంధీ పుట్టినరోజును ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు



**కడప, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ పుట్టినరోజును శనివారం కడపలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామి,క లౌకి,క సామ్యవాద పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీ 21 సంవత్సరాలుగా అధ్యక్షత వహించడం గర్వకారణం అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, శాంతి దూత నెహ్రూ, విప్లవ నేత నేతాజీ, ఉక్కుమనిషి పటేల్, ఉక్కు మహిళ ఇందిరమ్మ, రైతు నేత సంజీవరెడ్డి లాంటి నాయకులు అధిరోహించిన పదవి కాంగ్రెస్ అధ్యక్ష పదవి అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ 1999 నుంచి 2019 వరకు 6 పర్యాయాలు పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికయ్యారు అన్నారు. యుపిఏ చైర్పర్సన్‌గా, నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్పర్సన్‌గా, క్రియాశీలక పాత్ర వహించారన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, సోనియా గాంధీ మానస పథకాలు అన్నారు. సోనియాగాంధీ కృషివలనే ఐక్యరాజ్యసమితి మహాత్మాగాంధీ పుట్టిన రోజైన అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింసా దినంగా ప్రకటించిందఅన్నారు. త్యాగానికి మరో పేరు సోనియమ్మ అన్నారు. 2004 నుండి 2014 వరకు 10 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి పదవిని అధిష్టించే అవకాశం వచ్చిన తీసుకోలేదన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు, నిరాడంబరత నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలనలో ఒకరుగా అనేకసార్లు ఫోర్బ్స్, మ్యాగజైన్ టైం, న్యూ స్టేట్స్మన్ పత్రికలచే ఎంపిక చేయబడిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి కార్యదర్శి చీకటి చార్లెస్ పత్తిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మల్లెం విజయభాస్కర్, జిల్లా మాజీ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు షేక్ గౌసియా నాగరాణి లావణ్య,గౌరీ, లోకేశ్వరి, మల్లికా బేగం, అబ్దుల్ రసూల్ మామిళ్ళ బాబు, మామిళ్ళ, నరసింహులు, చెప్పలి పుల్లయ్య, నరసింహారెడ్డి, అమిర్ భాష,సతీష్ కుమార్, గోవర్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు.



### కడప సెవెన్ రోడ్స్‌లో.....

**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ గారి 77వ పుట్టినరోజును శనివారం కడపలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామి,క లౌకి,క సామ్యవాద పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీ 21 సంవత్సరాలుగా అధ్యక్షత వహించడం గర్వకారణం అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, శాంతి దూత నెహ్రూ, విప్లవ నేత నేతాజీ, ఉక్కుమనిషి పటేల్, ఉక్కు మహిళ ఇందిరమ్మ, రైతు నేత సంజీవరెడ్డి లాంటి నాయకులు అధిరోహించిన పదవి కాంగ్రెస్ అధ్యక్ష పదవి అన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ 1999 నుంచి 2019 వరకు 6 పర్యాయాలు పార్లమెంట్ సభ్యురాలుగా ఎన్నికయ్యారు అన్నారు. యుపిఏ చైర్పర్సన్‌గా, నేషనల్ అడ్వైజరీ కమిటీ చైర్పర్సన్ గా, క్రియాశీలక పాత్ర వహించారన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కుచట్టం, ఆహార భద్రత చట్టం, సోనియా గాంధీ మానస పథకాలు అన్నారు. సోనియా గాంధీ కృషివలనే ఐక్యరాజ్య సమితి మహాత్మా గాంధీ పుట్టిన రోజైన అక్టోబర్ 2ను అంతర్జాతీయ అహింసా దినంగా ప్రకటించిందఅన్నారు. త్యాగానికి మరో పేరు సోనియమ్మ అన్నారు. 2004 నుండి 2014 వరకు 10 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి పదవిని అధిష్టించే అవకాశం వచ్చిన తీసుకోలేదన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు, నిరాడంబరత నిలువెత్తు నిదర్శనం అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రభావశీలనలో ఒకరుగా అనేకసార్లు ఫోర్బ్స్, మ్యాగజైన్ టైం, న్యూ స్టేట్స్మన్ పత్రికలచే ఎంపిక చేయబడిందన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణు ప్రీతం రెడ్డి , పిసిసి ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి కార్యదర్శి చీకటి చార్లెస్. పత్తిపాటి చంద్రశేఖర్ రెడ్డి, పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మల్లెం విజయభాస్కర్, జిల్లా మాజీ మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు షేక్ గౌసియా నాగరాణి లావణ్య ,గౌరీ, లోకేశ్వరి, మల్లికా బేగం, అబ్దుల్ రసూల్ మామిళ్ళ బాబు, మామిళ్ళ, నరసింహులు, చెప్పలి పుల్లయ్య, నరసింహారెడ్డి, అమిర్ భాష ,సతీష్ కుమార్, గోవర్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు.

### మదనపల్లెలో...



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మరణానంతరం కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని ముందుకు నడిపించారన్నారు.తన రాజకీయ చాతుర్యంతో 2004,2009లో జరిగిన దేశ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని కొనియాడారు.అప్పట్లో బీజేపీ నాయకులు ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అర్హత సోనియాకు లేదని విమర్శలు చేయడంతో మన్మోహన్ సింగ్ ను ప్రధాని పీఠంపై కూర్చోబెట్టి గొప్ప త్యాగం చేశారని కితాబుచ్చారు.ప్రస్తుతం ఆమె తనయుడు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిర్వహించిన భారత్ జోడోయాత్రతో ప్రజలకు చేరువయ్యారన్నారు.2024న జరిగే దేశసార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ దిగ్విజయం సాధించడం తద్వారా రాహుల్ గాంధీ దేశప్రధాని పీఠంపై కూర్చుంటారని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం పెద్దఎత్తున మహిళలకు చీరలు పంపిణీ చేసి సోనియా గాంధీపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మదనపల్లి మండల అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,డాక్టర్ ఎస్.కే.బాషా,మహమ్మద్ అలీ,మహమ్మద్ రఫీ,శరత్ కుమార్,రెడ్డి,వై.రవి,బక్షు,నయ్యద్ బేగ్,ఈశ్వరమ్మ,రిజ్వానా,అమీర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

### జమ్మలమడుగులో...



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు నిర్వహించిన జమ్మలమడుగు మండల అధ్యక్షుడు మంచాల పుష్కరాలు తెలిపారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు పండ్లు, బ్రెడ్డు గర్భిణీ స్త్రీలకు పంచి పెట్టి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జమ్మలమడుగు మండలం అధ్యక్షుడు మంచాల పుష్ప రాజు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మంచాల పుష్ప రాజు మాట్లాడుతూ సోనియా గాంధీ ఒక త్యాగశీలి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలిగా ఆమె చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జమ్మలమడుగు టౌన్ ప్రెసిడెంట్ పదముతం రాజేష్, మైలవరం మండలం అధ్యక్షుడు తుపాకుల మహేష్ నాయుడు,పెద్దముడియం మండలం అధ్యక్షుడు చెన్నకేశవరెడ్డి,ఎస్సి సెల్ సంజయ్,బీసీ సెల్ ప్రవీణ్ ఎన్ ఎస్ యు ఐ కార్మిక సంఘం అధ్యక్షుడు మెరుగు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

### రాయచోటిలో...

**రాయచోటి, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ చీఫ్ సోనియామ్మ ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో 100 పుట్టినరోజులు జరుపుకోవాలని రాయచోటి నియోజకవర్గం గత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గోల్డ్ అల్లాబకష్ ఆకాంక్షించారు. సోనియాగాంధీ 77వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు ఆహారప పొట్లాలను (కుష్కా, గుడ్డు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది రాహుల్ గాంధీ, సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు లాగే ఈ ఈ సేవా కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అజ్మతుల్లా, రాయచోటి పట్టణ అధ్యక్షుడు దర్బార్ భాష, జిల్లా మైనార్టీ సెక్రటరీ యహియాబాష, చాంద్ భాషా తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



రాయచోటిలో రోగులకు ఆహారపొట్లాలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఎదురు దాడి చేసేందుకే సీఎం జగన్ 27 యాక్ట్ జీవో జారీ

### -టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్:** శనివారం రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయం(బత్యాల భవన్)లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జుడిషియల్ పవర్స్ లేకుండా 27 ఆక్ట్‌ను మంజూరు చేయడం దారుణమన్నారు. ఈ జీవో మొత్తం వైసిపి స్వలాభాల కోసమే చేశారని ఆరోపించారు.లిసాధారణంగా భూములు విషయంలో అన్నదమ్ముల మధ్య గాని కుటుంబ సభ్యుల మధ్య గాని అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవచ్చునని తెలిపారు. కానీ ఈ 27 ఆక్ట్ జీవోలో కేవలం డిప్యూటీ తాసిల్దార్లకు ఫుల్ పవర్స్ ఇచ్చి కోర్టుకు న్యాయవాదులు, బాధితులు అప్పిలేట్ చేసుకునే వీలు లేకుండా చేశారని విమర్శించారు.లివచ్చే ఎన్నికల్లో ఎవరైనా వైసిపికి ఎదురు చెప్పితే అటువంటి వారి భూములను ఏకంగా వేరే వాళ్ళ పేరుతో మార్పు చేసి బెదిరించేందుకు ఈ యాక్టును తీసుకొచ్చారని తెలిపారు. కావున వెంటనే ఈ 27 యాక్ట్ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లిపంచాయతీరాజ్ ఎన్నికల అప్పుడు కూడా ఎలక్షన్ కమిషన్ కు పవర్ లేకుండా కేవలం పోలీసులకు పవర్ ఇచ్చి ఏకగ్రీవాలు చేసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వచ్చే ఎన్నికల్లో కూడా అదేవిధంగా చేసేందుకు జుడిషియల్ కు పవర్ లేకుండా చేసి ఈ యాక్టును తీసుకొచ్చారని విమర్శించారు.లిమీరు ఎన్ని జీవోలు తీసుకొచ్చి ఓటర్లను భయపెట్టిన వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ఇలాంటి పిచ్చి జీవోలు అన్నింటిని మా నాయకుడు కాబోయే ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి చెప్పి రద్దు చేయించి చెత్త బుట్టలో వేస్తామని తెలిపారు., ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కారణాల వల్ల ఆర్థిక ఇబ్బందులు కలిగిన ఐదుకుటుంబాలకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిశనివారం ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం నిరూపించుకున్నారు. ప్రొద్దుటూరు పట్టణానికి చెందినమాబుహుస్సేన్‌కు ఫిజియోథెరపీ కోసం 20వేల రూపాయలు, హాజీజున్ అనే అబ్బాయికి హాయ్ షుగర్ ట్రీట్మెంట్ కు 50వేల రూపాయలు, షేక్ అయుష అనారోగ్య దృష్ట్యా 50 వేలు, షేక్ ఇస్మాయిల్ ఆటో డ్రైవర్ యాక్సిడెంట్ వల్ల కాలు ఆపరేషన్ చేయించుకొని ఇంటి అవసరాల కోసం 50 వేల రూపాయలు, ఏడో వార్డులోగలసురేఖ భర్త జైలుకు పోవడం వల్ల వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి చాలా దీనంగా ఉందని తెలుసుకొని వారికి 50 వేల రూపా యలు, మొత్తం కలిపి 2 లక్షల 20 వేల రూపాయలు అందజేశారు. అందుకు ఆ కుటుంబాల వారు ఎమ్మెల్యేకి సంతోషంగా ధన్య వాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# అధికార, ప్రతిపక్ష పార్టీల హయంలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా...

## బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు



ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ : గత కొన్ని రోజులుగా అభివృద్ధిపై విమర్శించుకుంటున్న అధికార ప్రతిపక్ష పార్టీలు వారి పార్టీల హయాంలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్దమా అని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు ప్రశ్నించారు. శనివారం స్థానిక ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో గత వారం, పది రోజుల నుండి ఎమ్మెల్యే రాచమల్లు, టిడిపి నాయకులు వరదరాజుల రెడ్డి, లింగారెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి అభివృద్ధి, అవినీతిపై విమర్శ, ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రజలను తప్పు ద్రోవ పట్టించేలా చేస్తున్న చర్యలు మానుకోవాలని వివరించారు. అభివృద్ధి పై పుట్టపర్తి సర్కిల్ లో బహిరంగ చర్చా వేదిక ఏర్పాటు చేసి చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. గతంలో పాలనా సౌలభ్యం కోసం జగన్ మోహన్ రెడ్డి 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారని, ఆ తరుణంలో పార్లమెంటరీ కేంద్రమైన రాజంపేట జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాల్సి వుండగా రాయచోటిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశారని, ఈ తరుణంలో ప్రొద్దుటూరును జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని బిజెపి, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేసినా ఎమ్మెల్యే రాచమల్లు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి తో చేసుకున్న లోపాయికారీ ఒప్పందం వలన అది కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రొద్దుటూరుకు రావాల్సిన మెడికల్ కాలేజ్ పులివెందులకు వెళ్లినా, ప్రొద్దుటూరు డిఎఫ్ఒ కార్యాలయం రాయ చోటి కి తరలివెళ్తున్న ఎమ్మెల్యే మిన్నకుండటంలో ఆంతర్యమేమిటో తెలపాలని డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు లో వున్న జిల్లా రిజిస్టార్ కార్యాలయం కూడా రాయచోటికి వెళ్తున్న ఎమ్మెల్యే నోరు మెదపలేదని విమర్శించారు. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా ను మదనపల్లె కేంద్రంగా మార్చడం లేదా రద్దు చేసే ఆలోచన కూడా వుందని తెలిపారు. పులివెందుల జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలనే ఆలోచన వున్న తరుణంలో ఎమ్మెల్యే ప్రొద్దుటూరు జిల్లా కేంద్రం ఎందుకు అడగడం లేదో తెలపాలన్నారు. 2019లో అప్పుల్లో వున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రస్తుతం 150 కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వంకదారి నరేంద్ర రావు, చెన్నా మోహన్, గౌరీ శంకర్, కంబగిరి తదితరులు పాల్గొన్నారు.

# పుత్తా నరసింహా రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించండి

## టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** గత 25 సంవత్సరాల నుండి కమలాపురం నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహా రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ రామనపల్లి ప్రజలను కోరారు.ఈ సందర్భంగా మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పుత్తా సేవలతోపాటు నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన మినీ మ్యానిఫెస్టోలో పొందు పరిచిన మాహాశక్తి పథకం ద్వారా ప్రతి పిల్లవాడి తల్లికి వందన ద్వారా 15000/- రూపాయలు అలాగే 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500/- రూ సంవత్సరానికి 3 సిలిండర్ల తోపాటు ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో వారిజిల్లాలలోఉచితప్రయాణం కల్పిస్తా రని,రైతులకుఅన్నదాతపథకం ద్వారా 20000 రూపాయలు బీసీలకు రక్షణ చట్టము ద్వారా నిరుద్యోగులు లకు నిరుద్యోగ భృతి తోపాటు20 లక్షల ఉద్యోగాలు కల్పనగా పేదలను పేద నుండి దనికులుగా మార్చడానికి కృషి చేస్తామని వివరించారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పథకాలుఅమలులోకివస్తాయని స్పష్టం చేశారు. నిరాధా రంగా73 సంవత్సరాలున్న చంద్రబాబు నాయుడును53 రోజులు జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని అయిన కూడా చంద్రబాబు ప్రజలకు అండగా ప్రజల వద్దకు వస్తున్నారన్నారు.పేదలకు ప్రభుత్వం న్యాయం చేయడంలో అభివృద్ధి, సంక్షేమము అమలు చేయడంలో విఫలమయిందని, పరిపాలన చేయలేక ప్రతిపక్ష పార్టీ నాయకులను హింసిస్తున్నారన్నారు.ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి పుత్తా నరసింహా రెడ్డిని ఎమ్మెల్యేగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి కొప్పోలు కృష్ణా రెడ్డి,టీడీపీ నాయకులు ముండ్ల నరసింహా రెడ్డి, సుబ్రహ్మణ్యం, మజ్ను,షేక్ బాషా భాయ్, బాలుడు,సిద్దయ్య, బాబు, కరీం,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అసమర్థ పాలనలో ప్రజలు కష్టాలు

## - నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** వైసిపి అసమర్థ పాలనలో రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారని శాంతిభద్రతలు క్షీణించాయని అభివృద్ధిపై దృష్టి సారించికపోగా ఎదురు ప్రశ్న వేసిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని జాతీయ ప్రధాన కార్యదర్శి టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు శనివారం పీలేరులోని పద్మావతి నగర్ వీధులలో కార్యకర్తలతో అభిమానులతో కలిసితిరిగారుప్రతివీధిలోను ఆయనకు బ్రహ్మరథం పట్టారు ఇంటి యజమానులు సాదరంగా ఇండ్లలోకి రమ్మని తేనేటి విందు ఇచ్చారు. మీరు భయపడవలసిన పనిలేదని చంద్రబాబు ప్రభుత్వం వస్తుందని పీలేరు నియోజకవర్గంలో మీపై అభిమానం పెరిగిందని మీరు తప్పక శాసనసభ్యులవుతారని గృహస్తులు తెలిపారు అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి విలేకరులసమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒకసారి ఓటు వేసి గెలిపిం చమని వేడుకోగా నమ్మి ఓటు వేసి గెలిపిస్తే అందరిని ఉంచారని నవరత్నాలను చూసి అందరూనవ్వుకుంటున్నారని భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ 9 హామీలతో కూడిన కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేస్తున్నారు. 18 సంవత్సరాల నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు తమ తల్లుల ఖాతాల్లో జమ చేస్తారని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామని, మహిళలందరికీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, ప్రతి నిరుద్యోగికి నెలకు యువ గళం నిధి నిధి కింద 3000 రూపాయలు, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20000 బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అండగా ఉంటామని ప్రతి ఇంటికి ఉచిత నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని 5 ఏళ్లలో పేదల ఆదాయంరెట్టింపు చేస్తామని తెలిపారు.ఈ సమా వేశంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకుడు కోటపల్లి బాబురెడ్డి, మల్లెల రెడ్డి భాష, రియాజులటి శ్రీనాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర,ఆర్బీఐవెంకటరమణారెడ్డి, అమర్నాథరెడ్డి, జీవి రవికుమార్, కంచి సూరి, పురంరామ్మూర్తి, బాలాజీ, మునాఫ్, వై రెడ్డప్ప రెడ్డి, లక్ష్మీకర్, సుబ్బయ్య, మహమ్మద్ పిర్, ఖాజాఫిర్, మల్లెలసాధన,అనురాధ, లక్ష్మీకాంతమ్మ, రమాదేవి, రేఖ,అబిద్,మిట్టపైన శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏవి ప్రవీణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఏవి ప్రవీణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు ములకలచెరువులోని మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజకవర్గంలోని ఆరు మండలాల కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున చేరుకొని భారీ జనసందోహం మధ్య బాణాసంచా కాల్చుతూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఏవి ప్రవీణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాఆయనఅభిమానులుమాట్లాడుతూ నియోజకవర్గంలో మా నాయ కులు ఏవి ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఎంతోమంది అభిమానులు, కార్యకర్తలు ఉన్నారని, ఆయన నియోజకవర్గంలో పర్యటించి వచ్చే ఎన్నికలలో పోటీ చేస్తే మేము అందరంఆదరించిఅత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. అనంతరం మాజీఎమ్మెల్యేఏవిలక్ష్మిదేవమ్మఅభిమానులుతోసమావేశమై కాసేపు ముచ్చటించారు.నియోజకవర్గంలోని కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గంటా నరహరిచారిటబుల్ ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గంరాజంపేట మండలం, కొల్లావారిపల్లి పంచాయతీ మిట్టా హరిజనవాడ(అంబేద్కర్ కాలనీలో గంటా నరహరి చారిటబుల్ ద్వారా చీరల పంపిణీ చేసిన రాజంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య సర్పంచ్ మలగాసి మహేష్, చెంగయ్య, శివశంకర్, తిప్పన శంకరయ్య ,గ్రామపెద్దలు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది..గంటా నరహరి సేవా కార్యమాలను ప్రజలు, మహిళలు మెచ్చుకుంటూ రాబోయే ఎన్నికల్లో టీడీపీని కచ్చితంగా గెలిపిస్తామని వాళ్ళ యొక్క ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం

**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో 27 మంది గర్భవతులు పాల్గొన్నారు. వీరికి ఆరోగ్య పరీక్ష లు చేసిన తరువాత ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన,,జననీ సురక్ష యోజన,జననీ శిశు సురక్ష పథకాల గురించి గర్భవతి తీసుకొను జాగ్రత్తల గురించి వైద్యాధికారి డా.హనీఫ్ బాబ వివరించారు కంటి జబ్బులపైన తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ యం.ఎస్ తేజ అవగాహన కల్పించారు. గర్భవతులు రక్తహీ నత లేకుండ పోషకాహారం తీసుకోవాల్సిందిగా సీహెచ్ఓ క్రిష్ణమ్మ పేర్కొన్నారు. సూపర్‌వైజర్ బి.ఏ.వర ప్రసాద్ ఈ నెల పదకొండు నుండి పదహారో తేదీ వరకు జరగనున్న మిషన్ ఇంద్ర ధనుష్ లో ఏ కారణం చేత నైన వ్యాధినిరోధక టీకాలను వేపించని పిల్లలకు ఈ మిషన్ ఇంద్ర ధనుష్ లో వేపిం చాలని కోరారు. ఈ కార్య క్రమం లో డా.హనీఫ్ బాబ , ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ తేజ సీహెచ్ఓ క్రిష్ణమ్మ ఫార్మాసిస్టు శ్రీధర్ , స్టాఫ్ నర్స్ లక్ష్మణ్ స్వామి సూపర్‌వైజర్ బి.ఏ.వర ప్రసాద్ సీహెచ్ఓ దివ్య లక్ష్మి ఎల్.టీ.ప్రసాద్ ఆరోగ్య కార్యకర్త సుహాషిణి డీఈఓ ప్రసన్న ఆశా కార్యకర్త లు వరలక్ష్మి శివ జ్యోతి పోలమ్మ విజయ కళావతి జ్యోత్స్న రామక్క ప్రభావతి గర్భవతులు పాల్గొన్నారు.



# మదిరేపల్లెలో కోలాటం గజ్జ పూజ

– పండుగల మహిళల కోలాటం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మదిరేపల్లె గ్రామంలోని దేవాలయం ఆవరణలో గజ్జ పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం శ్రీ సీతారామ మహిళా కోలాట బృందం మదిరే పల్లె గ్రామం నందు గజ్జపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మదిరేపల్లె గ్రామంలో గత60 రోజుల నుండి కోలాటంను గురువు చిరంజీవి ఆధ్వర్యంలో మహిళలకు నేర్పించారు. వీరికి కోలాటంలో పూర్తిస్థాయిగా నైపుణ్యం తీసుక రావడం జరిగిందని గురువు వివరించారు. శుక్రవారం రాత్రి పూజ కార్యక్రమం నిర్వహించామని గురువు తెలిపారు. శనివారం ఉదయంఐదుగంటలవరకు కోలాటం నిర్వహించారు. సమాజంలో మహిళలు అన్ని స్థానాల్లో ముందుండారని, కళానై పుణ్యంలో స్త్రీలు, పురుషుల కన్నా తక్కువఏమికాదని ఈ కళలకు నిదర్శమని ఆయన కొనియా డారు. కోలాటంపండుగవాతావరణంలానిర్వహించారు. ఈకార్యక్రమాన్ని తిలకిం చటానికి గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజంపేట డీఎస్పీ కార్యాలయం ఎర్రబల్లికి తరలింపు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట ఆర్ఎస్ రోడ్డులోని డి.ఎస్.పి కార్యాలయాన్ని రాజంపేట మండలం బోయినపల్లి సమీపంలోని ఎర్రబెల్లి గ్రామం వద్ద ఉన్నటువంటి బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆర్టీవో కార్యాలయం వెనుక వైపున గల హార్టికల్చర్ ఆఫీస్‌లోని గ్రౌండ్ ఫ్లోర్ లోకి ఈరోజు మార్చారు. కావున ఈ విషయాన్ని రాజంపేట సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బంది, ప్రజలు మీడియా వారు గమనించి సహకరించవలసిందిగా రాజంపేట డిఎస్పి వి ఎన్ కె చైతన్య తెలిపారు.

# నిరాశ్రయులకు అల్పాహారం పంపిణీ

– నిరాశ్రయులు మధ్య నేట్లపల్లి పన్విత్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

– మైదుకూరు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు బస్టాండ్ లోని నిరాశ్రయుల వసతి గృహం నందు నేట్లపల్లి పన్విత్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ మైదుకూరు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మైదుకూరు మండలం పెద్ద శెట్టిపల్లి గ్రామానికి చెందిన నేట్లపల్లి సుబ్బరాయుడు, నేట్లపల్లి కవిత దంపతుల కుమారుడునేట్లపల్లి పన్విత్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు నిరాశ్రయుల మధ్య చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు తెలపడం జరిగింది. ఆశ్రమంలో నిరాశ్రయుల మధ్య కేక్ కటింగ్ చేసి ఉదయం టిఫిన్ కు అవసరమైన అల్పాహారాన్ని 70 మందికి ఆశ్రమంలో మరియు రోడ్లపై తిరిగే యాచకులు నిరాశ్రయులకు అందించడం జరిగింది. ఒక పూటైన వారి ఆకలి తీర్చినందుకు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ, జాన్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మరియు సభ్యులు యూనస్, శ్రీను ఆధ్వర్యంలో ఆ కుటుంబీకులకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.



# రాష్ట్రంలో అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి

– నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అధికారం చేపట్టి నాలుగన్నరేళ్ల తర్వాత ఒక్క గ్రూప్ – 2 నోటిఫికేషను విడుదల చేసి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతను వైకాపా ప్రభుత్వం మోసం చేసిందని మదనపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ ఆరోపించారు. శనివారం మదనపల్లి పట్టణం,రాజంపేట పార్లమెంట్‌తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగు యువత పిలుపు మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలనిడిమాండ్‌చేశారు. మోసపూరిత వాగ్దానాలలో భాగంగా ప్రతి యేటా జాబ్ క్యాలెం డర్‌ను విడుదల చేస్తూ యువత, విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మిస్తూ, ఎన్నికల ప్రచారంలో అడ్డగోలు హామీలిచ్చి అధికార పీఠం ఎక్కగానే హామీలనుముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి గాలికొదిలేశార న్నారు. మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న తరుణంలో మరోసారి మోసం చేయడానికి సిద్దపడ్డారని విమర్శలు సంధించారు. దీనిని దృష్టిలోఉంచుకొని నిరుద్యోగ యువత, విద్యార్థులు మోసపూరిత వైకాపా ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ బావాజాన్, ప్రణయ్ రాయల్,శివ కృష్ణ, బి.శ్రీరాములు, లలిత్,నాని తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.

# భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో మాచనూరు సుబ్బరాయుడు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మైదుకూరు 9వ తేదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్య క్రమం కడప జిల్లా మైదుకూరు మండలము ముది రెడ్డి పల్లే గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిమైదుకూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం పథకాలు గురించి అందరికీ నానో ఎరువులు పురుగు మందులు డ్రోన్ ద్వారా పిచికారి చేయు విధానం గురించి చెప్పడముజరిగినది. ఈ కార్యక్రమంలో మైదుకూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాచనూరు సుబ్బ రాయుడు , మైదుకూరు రూరల్ మండలం అధ్యక్షులు ఆ రమణయ్య మైదుకూరు అర్బన్ మండల అధ్యక్షులు రామకృష్ణ , కాజీపేట మండల అధ్యక్షులు అజయ్ మరియు బిజెపి అభిమానులు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఆర్ రామక్రిష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు ఎంతో ఉపయోగకరం

– మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్) స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు శనివారం ఏర్పాటు చేసిన రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు ప్రారంభించారు. ఈ శిబిరం లో కోవరగుంట పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ శ్రావణి,నగరి గుట్ట, బాకరాపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ల్యాబ్ టెక్నీషియన్ లు సురేష్, సంపత్ కుమార్, రక్తనిధి ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ లు 670 మంది విద్యార్థులకు రక్తగ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసి వారి వారి రక్త గ్రూపులు తెలియ జేశారు. ఈసందర్బంగామండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో రక్తగ్రూప్ నిర్ధారణ ఎంతో ప్రాముఖ్యమైనదని, అలాంటి ప్రాముఖ్యమైన కార్యక్రమం విద్యార్థులకు ఉచితంగా నిర్వహిం చడం అభినందనీయం అని, ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ను, ల్యాబ్ టెక్నీషియన్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాలఉపాధ్యాయబృందం, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అభివృద్ధికి నిరోధకం



**బద్వేలు మేజర్ న్యూస్:** శనివారం బద్వేలు పట్టణం నందుగల ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవ సమావేశము కడప జిల్లా సమాచార హక్కుచట్టం రక్షణ వేదిక ఆధ్వర్యాన జిల్లా ఉపాధ్యక్షులు బద్వేలు గురుమూర్తి అధ్యక్షతన నిర్వహిం చడమైనది. ముఖ్య అతిథులు యోగి వేమన విశ్వవిద్యాలయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ అవినీతి అభివృద్ధికి పెనుభూతంలాటిది అవినీతి లేని దేశాలే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయి. ప్రస్తుతం భారత దేశంలో అవినీతి పెరిగిపోతున్నది. ప్రజలు అవినీతిలో కూరుకుపోయారు. అవినీతి నిర్మూలనకు అందరూ నిజాయితీగా అంకితభావంతో కృషిచేసి దేశ అభివృద్ధికి కృషి చేయాలనిపిలుపునిచ్చారు. సభాధ్యక్షులు గురుమూర్తి మాట్లాడుతూపాలకులు ఓటర్లను అవినీతిపరులుగా తయారుచేసి దేశ అభివృద్ధి నిరోధకులుగా తయారైనారు. లంచం లేకుండా పేదప్రజల పనులు చేయని కొందరు ప్రభుత్వ అధికారులు,ప్రోత్సా హిస్తున్న ప్రజా ప్రతి నిధులు ఎక్కువవుతున్నారు. కనీసం ప్రాజెక్టుల నిర్మాణంలో, పేద ప్రజల ఉచిత నిత్యావసర వస్తు వుల సరఫరాలో కూడ అవినీతి రాజ్యమేలు తున్న దని అవినీతి నిర్మూలనకు కఠనమైన చట్టాలను చేసి అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్షులు యస్.ఎ.సత్తార్,బి.సి చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బి.సి.రమణ, సి.పి.ఐ సీని యర్‌నాయకులువెంకటసుబ్బయ్య, జి.శ్రీనివా సులు కన్స్యూమర్స్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్య క్షులు, యస్.సి, యస్.టి మానిటరింగ్ కమిటీ సభ్యులు సి.నారాయణ, అంబేద్కర్ భవన అభివృద్ధ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జకరయ్య, కేశవ,యు. మునెయ్య, రిటైర్డ్ యం.ఇ.ఒ రామసుబ్బయ్య, డి.వై.యఫ్.వై పట్టణ కార్యదర్శి జి.నాగార్జున, జాతీయ బి.సి సంక్షేమ సంఘ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు యు.రమణ యాదవ్,డి.బి.యఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య,యంఆర్పియస్ జిల్లా అధ్యక్షులు శిఖామణిబి.సి.సంఘ నాయకులు రంగరాజు,శివరామయ్య, ఆవాజ్ కమిటీ సభ్యులు కె.బి రసూల్,ఖాజాగౌస్,లెక్చరర్లు డా.రవిబాబు, శ్రీనివాసులు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత షేక్ మహబూబ్ సాహెబ్ ఉపాధ్యాయులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పెంపు నిర్ణయం చారిత్రకం



**తొండూరు మేజర్ న్యూస్ :** వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేపట్టిన నేపంచంలో ఆరోగ్యశ్రీ పెంపు నిర్ణయం చారిత్రకమని డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొండూరు ఎస్పీఎఫ్ కార్యాలయంలో కిషోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు లక్షల వరకు ఉన్న ఆరోగ్యశ్రీ ఆర్థిక సాయం రూ.25 లక్షల వరకు పెంచడం గొప్ప విషయం అన్నారు. ముఖ్య మంత్రి జగన్ పాలనలో అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్నార న్నారు. వైద్య రంగానికి కూడా అధిక ప్రాధాన్యత నివ్వడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఇప్పటికే జగనన్న సురక్షపథకంద్వారా ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిం చడం ప్రజలు మరిచిపోలేరన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడు రకాల ఖరీదైన వైద్య సేవలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకు పోయింద న్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.25 లక్షల వరకు వర్తింప చేసేలా జగన్ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రజలు హర్షిస్తున్నారన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా ఏపీ సీఎం జగన్ అమలు చేయడం చరిత్రలోసువర్ణఅక్షరాలతో నిలుస్తార న్నారు. మొత్తం మీద ఆరోగ్యశ్రీ ఆర్థిక సాయపెంపు పట్ల ప్రజానీకం హర్షం వ్యక్తంచేస్తుందనికిషోర్ వెల్లడించారు.

# లారీల పార్కింగ్ స్థల వివాదానికి అధికారులు తెరదించాలి

## – లారీ అసోసియేషనుకు స్థలాన్ని కేటాయించి చట్టబద్ధత కల్పించాలి – బీసీహెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ హితవు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లారీ అసోసియేషన్ స్థలంపై రాజకీయ పెత్తందారులు రంగులు పులమడం మానుకోవాలని బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బోడెం రాజశేఖర్ హితవు పలికారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లా డుతూ రాజకీయ పార్టీ నేతల విభేదాలు కారణం గానే లారీ అసోసియేషన్ భూమి విషయంలో లారీ యాజమాన్యులకు,కార్మికులకు విఘాతం ఏర్ప డిందని పేర్కొన్నారు.గత 30 ఏళ్లుగా వందలాది కుటుంబాలు లారీ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ ద్వారా జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు.వారు వాహనాల పార్కింగ్ కోసం స్థలం కావాలని దీర్ఘకాలంగా కోరుతున్న విషయం అందరికీ తెలిసిందేనని,అయితే దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ వారికి 1.80 ఎకరాల స్థలాన్ని అధికారులు ప్రతిపా దించడం పట్ల అభ్యంతరాలను ఖండించారు. లారీల పార్కింగ్ స్థలం కబ్జా చేయడానికేనన్న విమర్శలపై ప్రభుత్వ అధికారులే దీనికి సమా ధానం చెప్పాలన్నారు.లారీ అసోస యనుకు స్థలం కేటాయించే విషయంలో పార దర్శకంగా అన్ని సమస్యలను అధికారులు పరి గణలోనికి తీసుకొని వాటికి పరిష్కారం చూపాల న్నారు. అదే విధంగా ప్రజలకు రక్షణ భద్రతపైన భరోసా ఇవ్వాలన్నారు. తాము ప్రజా సమస్యలపై పోరాటం చేయడానికి ఎప్పుడూ ముందుంటామని ప్రకటించారు.బలహీన వర్గాలు రాజకీయంగా రాణించి నప్పుడు మాత్రమే అన్నింట ప్రాధాన్యత దక్కుతుందన్నారు.మదనపల్లె లో జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు కోసం పది సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తున్నా దానికి ఇప్పటికి సహకారం అందలేదని వాపోయారు.బిసి వర్గాలకు పెద్దపీట వేసేవిధంగా త్వరలోనే బీసీ హెచ్‌పిఎస్‌ను జాతీయస్థాయిలో విస్తరి ంచను న్నామని ప్రకటించారు. అలాగే మదనపల్లె నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో బడుగు,బలహీన వర్గాలు తమ ఓటు ద్వారా నేతలకు గుణపాఠం చెప్పనున్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ సలహాదారులు వైవి శేఖర్ నాయుడు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సి.రామలింగయ్య,ఉమ్మడి జిల్లాల ప్రచార కార్యదర్శి ఏ.రెడ్డప్ప,మైనారిటీ డివిజన్ అధ్యక్షులు అమానుల్లా,డివిజన్ ఉపాధ్యక్షులు రామకృష్ణ, మదనపల్లె తాలూకా గౌరవ అధ్యక్షులు రమణ, మదనపల్లి డివిజన్ ఉపాధ్యక్షులు రియాజ్,డివిజన్ గౌరవ సలహాదారులు రఘు, రాయలసీమ యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మణి శంకర్,డివిజన్ ఉపాధ్య క్షులు గురుమూర్తి, తాలూకా మైనార్టీ గౌరవ సలహా దారులు మస్తాన్,మదనపల్లి గౌరవ సలహాదారులు కృష్ణప్ప, మైనార్టీ గౌరవ సలహాదారులు చాంద్ బాషా,తాలూకాయూత్‌కార్యదర్శికుమార్, మద న పల్లిప్రచారకార్యదర్శిరాజాతదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం గరీబ్ కళ్యాణ్ యోజన

## – బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకం కింద పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బియ్యం వరంలాంటిదని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ పేర్కొన్నారు. శనివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ తో కలిసి రేషన్ ఇచ్చే వాహనాలకు మోడీ బొమ్మను అతికించారు అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. పేద ప్రజల పట్ల చిత్తశుద్ధితో బిజెపి కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన పథకాన్ని మరో 5 ఏళ్ల వరకు పొడగించడం శు భపరిణామన్నారు. కరోనా సమయంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. దీంతో దేశంలోని 80 కోట్ల మంది ప్రజలకు ఉచితంగా బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. అలాగే ఉచితంగా కరోనా వ్యాక్సిన్ కూడా అందించారన్నారు. అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్ రద్దు లాంటి సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రధాని మోడీ అలుపెరగని సేవలు చేస్తున్నారన్నారు. ముద్రయోజన, బేటిపడావో–బేటిబచావో, సుకన్య సమృద్ధియోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ తదితర 306 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా స్మార్ట్ సిటీ కింద రాష్ట్రంలోనికాకినాడ,తిరుపతి,అమరావతి, విశాఖ పట్నం లను గుర్తించి కేంద్ర నిధులతో అభివృద్ధి చేపట్టడం జరుగుతోందన్నారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ.. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను అగ్రస్థానంలో నిలిచేందుకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుష్మా, సునీల్, ప్రసాద్ రెడ్డి, దొంతు సుమన్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు పవన్ కుమార్, మాదా లోకేష్, సురేంద్ర సాయి, మునగల చంద్ర షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.



# బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** నేడుచెన్నూరులో జరగబోయే కమలా పురం నియోజకవర్గం సామాజిక సాధికార యాత్రలో భాగంగా శనివారం చెన్నూరులో వైఎస్‌ఆర్సిపి పార్టీ జెండా ఊపిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనం తరం వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

# తుఫానుతో నష్టపోయిన రైతులను ఉదారంగా ఆదుకోవాలి

## – టిడిపి నాయకులు ఆర్.జె.వెంకటేష్ డిమాండ్



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాల ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ఆదుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన టిడిపి నాయకులతో కలిసి నిమ్మనపల్లి మండలం,రామాచార్లపల్లిలో నష్టపో యిన వరి పంటను కలిసి పరిశీలించి రైతులకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఉర్లగడ్డకి ఉల్లిగడ్డకి తేడా తెలియకపోవడం శోచనీయమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి వ్యవ సాయంపైన అవగాహన లేదని,తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన ముఖ్యమంత్రి కనీసం కాలు అడుసులో కూడా పెట్టలేదని కంటితుడుపు చర్యగా ప్రతిపక్ష నేత బాపట్లకు వస్తున్నాడు కాబట్టి ముఖ్యమంత్రిగా పరామర్శించకపోతే బాగుండదని మొక్కుబడి పర్యటన చేశాడని ఎద్దేవా చేశారు. తుఫాన్ ప్రభా వంతో రాయలసీమలో వరి,ఉద్యాన పంటలైన టమోటో,అరటి మొదలై నవన్నీ పూర్తిగా నష్టం జరిగిం దని,కోస్తా జిల్లాలలో మిరప, మినుము,పత్తి తదితర పంటలన్నీ పూర్తిగా దెబ్బతిన్నా యన్నారు. గతంలో విశాఖలో హుద్ హుద్ తుఫాను వచ్చి నప్పుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి కేవలం వారం రోజుల్లో విద్యుత్,నీటి సరఫరా చేసిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు.ముందుగానే తెలుసు కుని,అక్కడికి చేరుకున్నాడని ముందస్తు సహాయక చర్యలు చేపట్టాడని,అందువలన విశాఖ తొందరగా తుఫాన్ ప్రభావంతో గట్టెక్కిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోన్నందు వలన నష్టం ఎక్కువగా సంభవించిందన్నారు.గతంలో హెక్టారు కు రూ.20 వేలు నష్టపరిహారం ఇచ్చారని, ఇప్పుడు పంట ఖర్చులు ఎక్కువయ్యాయని,అయినా పంట నష్టపరిహారాన్ని రూ.15 వేలకు తగ్గించారని అది కూడా ఒక్క రైతు కూడా చెల్లించలేదని,వెంటనే నష్టపరిహారం చెల్లించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వాహ కార్యదర్శి రాటకొండ మధుబాబు,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నవీన్ చౌదరి, రాజన్న,రెడ్డప్ప, సుధాకర్‌రైతులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే...రాజమార్గం...



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** క్షణికావేశంలో గొడవలు పడి కేసులు పెట్టుకుని కోర్టుకు వెళ్లి ఇబ్బందులు పడకూడదని రాజీ మార్గమే రాజమార్గమని లక్కిరెడ్డిపల్లె మండలం న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ లక్కిరెడ్డిపల్లి సివిల్ కోర్టుజడ్జిఫైజున్నీసాపేర్కొన్నారు.జాతీయలోకాదళత్ కార్యక్రమంలో భాగంగా శనివారంలక్కరెడ్డిపల్లికోర్టులోలోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో 49 కేసులు పరిష్కారమయ్యాయని అందులో 29,25, 180 రూపాయలు వసూలు అయినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా కక్షదారులుచిన్నచిన్నగొడవలకుపాల్పడకుండాసమస్యనురాజీగా పరిష్కరిం చుకోవాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి,చెన్నకృష్ణయ్య,బాలాజీరెడ్డి,సీఐజీవనగంగనాద బాబు,ఎస్‌ఐలు మల్లికార్జున్ రెడ్డి,వినోద్ కుమార్ కొండారెడ్డి,కక్ష దారులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రంలో వికసిత భారత సంకల్పయాత్ర



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని భారతి జనతా పార్టీ సీనియర్ బిజెపి నాయకుడు బిపి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూవికసిత భారత సంకల్పయాత్ర లో భాగంగా వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం లో భారత ప్రధానమంత్రి ప్రధాని నరేంద్ర మోది కార్యక్రమం వీక్షించండం జరిగింది.కార్యక్రమం కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ బాలకృష్ణ నేతృత్వంలో జరిగింది. జి.రాజమోహన్ రెడ్డి, డాక్టర్ కాంతి శ్రీ, డాక్టర్ లావణ్య, డిపిసిసి బాలయ్యతోపాటురైతులు అనంతరాజుపెట కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద వితరణ

## పెరుగు వీర నారాయణ యాదవ్ ,బద్రిపల్లే సర్పంచ్ గుత్తి వీర నారాయణ యాదవ్‌కు ఘనంగా సన్మానం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండల సామాజిక ఆరోగ్య కేంద్రం నకు ఆరోగ్య పరీక్షలు నిమిత్తం ప్రతి నెల 9 వ తేదీ వచ్చు గర్భిణీ మహిళలకు మరియు రోగులకు సంతృప్తికరమైన “మాత అన్న ప్రసాద వితరణ” కార్యక్రమంలో భాగంగా సుమారు 200 మంది కి అన్న ప్రసాద వితరణ ను చాపాడు మండలం అల్లాడుపల్లే గ్రామానికి చెందిన పెరుగు వీర నారాయణ యాదవ్ ( ఎన్ ఎం ఎల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్‌హెచ్‌వైడి )కంపెనీ తరుపున భోజనం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా పెరుగు వీర నారాయణ యాదవ్ మరియు బద్రిపల్లే సర్పంచ్ గుత్తివీరనారాయణ యాదవ్‌ని హాస్పటల్ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి శేషగిరి , గుత్తి వీర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## వై.ఎస్.ఆర్.సి.పి సామాజిక బస్సు యాత్రను జయప్రదం చేయండి

బీసీ మైనారిటీలను చట్టసభలకు పంపిన ఘనత సీఎం జగన్ దే - ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



**కడప మేజర్‌న్యూస్:** కమలాపురం నియోజక వర్గంలో జరగబోయే వైఎస్ఆర్సిపి సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎంఎల్సిరమేష్ యాదవ్ వైసీపీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల వారిని కేవలం ఒక ఓటు బ్యాంకు లాగా చూశారే తప్ప వారిని రాజకీయాలలోకితీసుకొనివచ్చి ప్రోత్సహిం చలేదని కానీ ముఖ్యమంత్రి సీఎం జగన్ మాత్రం బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ వర్గాల వారిని ఒక ఓటు బ్యాంకు లాగా చూడకుండా వారిని కూడా రాజకీయాలలోకి తీసుకొని వచ్చి ప్రోత్సహించి ఉన్నత పదవులు ఇచ్చిన ఘనత సీఎం జగన్కు మాత్రమే దక్కుతుందని ఆయన అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఒక్కముస్లింమైనారిటీవ్యక్తికి కూడా చంద్ర బాబు నాయుడు మంత్రి పదవి ఇవ్వలేదని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు. మైనారిటీ శాఖ మంత్రిగా ఒక ఓసి వ్యక్తికి కట్టబెట్టిన నీచ చరిత్ర చంద్రబాబు నాయుడుది అని ఆయన అన్నారు. ముస్లిం మైనారిటీలను రాజకీయంగా ప్రోత్సహించి శాసనసభ్యులుగా మంత్రులుగా చేసిన ఘనత సీఎం జగన్‌కి దక్కుతుందని ఆయన అన్నారు. బీసీ వర్గానికి చెందిన తనను ఎమ్మెల్సీగా చేసి చట్టసభలకు పంపించడమే ఒక గొప్ప విషయమని ఆయన అన్నారు. పార్టీకోసం కష్ట పడిన వారిని ముఖ్య మంత్రి జగన్ సముచిత స్థానం కల్పిస్తారని ఆయనఅన్నారు. ఎస్సీలుగా పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అయితే ఎస్సీ బీసీ మైనారిటీలను రాజకీయంగా ప్రోత్సహించి చట్ట సభలకు పంపిన ఘనత సీఎం జగన్ది అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు.

## విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

## కళలు, కళాకారులను ప్రోత్సహించాలి

రాయచోటిలో పద్మశ్రీ ఘంటసాల సంగీత లహరి - కాంగ్రెస్ నేత ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కళలకు కణాచి రాయచోటి అని, రవి కళానికేతన్, ఆభినయ ఆర్ట్ అసోసియేషన్, వెంకటేశ్వర నాట్య మండలి, అన్నమయ్య హరికథ నాట్య కళామండలి, విగ్నేశ్వర నాటక మండలి, వంటి ఎన్నో సంస్థలు పట్టణంలో వెలిశాయని, సంస్థ కళాకారులు చలనచిత్ర రంగంలో కూడా ప్రవేశించి నటించారని, వీరాచారి, మార్కాపురం వెంకటేశ్వర్లు, ప్రసాద్ రెడ్డి, సుబ్బరాయుడు, అటువంటి కళాకారుల నివాసంలో ఈ ఘంటసాల సంగీత లహరి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని డిసిసి మైనార్టీ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. తెలుగు చలనచిత్ర అగ్ర సినీ గాయకుడు ఘంటసాల జయంతి సందర్భంగా స్థానిక డైట్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో సంగీత లహరి కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న సంగీతం, సాహిత్యం, చిత్రలేఖన శిల్పం,నాట్యం నాటక రంగం వంటి కళా రంగాలను, కళకు, కళాకారులకు ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన అన్నారు. బాలబ్రహ్మం పాడిన తెలిసిందిలే.. తెలిసిందిలే! పాట సంగీత ప్రియులను ఎంత గానో ఆకట్టుకుంది. చిరు వేదికపై షమీం, రిటైర్డ్ డిసిటిఓ హరి ప్రసాద్, నాగరాజు తీయటి కంఠంతోఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ



గాయకుడు పాత్రికేయుడు హరి, అభినయ ఆర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు ఎస్. అభినయ్, ఆడిటర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు, అడ్వకేట్, పలు ఉపాధ్యాయులు, కవులు కళా కారులు సంగీత ప్రియులు పాల్గొన్నారు.

## తెలుగు మహాసభలకు ఆహ్వానం అందుకున్న గంగనపల్లి వెంకటరమణ



అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఆహ్వాన పత్రం అందుకుంటున్న గంగనపల్లి వెంకటరమణ

**నందలూరు మేజర్ న్యూస్:** ఆంధ్ర సారస్వత పరిషత్తు, చైతన్య విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 5, 6, 7 తేదీలలో జరిగే 2వఅంతర్జాతీయ తెలుగు మహా సభలకు మండలంలోని నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ ఆహ్వానం అందుకున్నారు. నెల్లూరుజిల్లా కావలి పట్టణంలో శనివారం జరిగిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు (ఆర్. యు. పి. పి.) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంఘం అధ్యక్షులు ఎం సంపత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం. రవిచంద్ర కుమార్, పూర్వాధ్యక్షులు తుమ్మల గిరిరాజ్ లు మహాసభలకు ఆహ్వానం పలుకుతూ ఆహ్వాన పత్రాన్ని అందించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు దేశ విదేశాలనుండిఎందరోతెలుగు ప్రముఖులు హాజరవుతున్న ఈ సమావేశాలకు తనకు ఆహ్వానం అందడం పట్ల గంగనపల్లి వెంకటరమణ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి

## మూడవరోజు పాదయాత్రలో ప్రజల సమస్యలపై...

**కలసపాడు మేజర్‌న్యూస్ :** మూడవరోజు పాదయాత్రలో భాగంగా మండలంలోని జాతివర్తిపల్లె పిడుగుపల్లె పిట్టగుంట ఓబులాపురం చెన్నారెడ్డి పల్లె ఉప్పులూరుగ్రామాలలోపల్లె పల్లెకు రితీష్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా రితీష్ కుమార్ రెడ్డికి గ్రామ గ్రామాన స్థానిక సమస్యలపై ఫిర్యాదు చేశారు ప్రజల సమస్యలను విన్న సతీష్ కుమార్ రెడ్డి తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిస్థాయిలో పరిష్కరించడానికి మీకు అండగా ఉంటుందనిభరోసా ఇచ్చారు. మండలంలో ఎక్కువగా భూ సమస్యలు వాలంటీర్ల పెత్తనాలు రైతులకు రావలసిన ఈ క్రాపు ఒక వర్గానికే ఇవ్వడము ఏకపక్ష ధోరణి నడుపుతున్నారని ఎద్దేవా చేశారు కచ్చితంగా మన ప్రభుత్వం వస్తుందని మన అభ్యర్థి బొజ్జ రోషన్నను అత్యధికమెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల మాజీ మార్కెట్ యార్డ్‌చైర్మన్‌రంతోతెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడువెంకటరామిరెడ్డి చెముడురు నాగేశ్వరరావు యువనాయకుడు దుగ్గిరెడ్డి మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి ఓబులాపురం అశోక్ కుమార్ రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ అమర్నాథ్ రెడ్డి బి రాజశేఖర్ రెడ్డి బోయిల్లా నరసింహారెడ్డి చెన్నారెడ్డి పల్లెతెదేపా నాయకులు కొండా లక్ష్మారెడ్డి ముత్తుముల చంద్రశేఖర్ రెడ్డి నారాయణరెడ్డి ఎన్ వెంకట్రామిరెడ్డి మరియు కాశి నాయన కలసపాడు మండలం తెదేపా నాయకులు కార్యకర్తలు భారీగా పాదయాత్రకు తరలివచ్చారు



## లోక్ అదాలత్ ద్వారా 264 కేసులు పరిష్కారం

వివిధ కేసుల్లో 21 లక్ష 25 వేల 473 రూపాయలు రికవరీ

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జెస్ కోర్టులో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో 264 కేసులు పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సిద్దవటం, ఒంటిమిట్ట, అట్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ కేసుల్లో 21 లక్ష 25 వేల 473 రూపాయలు రికవరీ చేశామన్నారు. కక్షిదారులు తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కేసుల్లో రాజీ మార్గం రాజ మార్గాన్ని పొందవచ్చునన్నారు. గ్రామాల్లో ఏవైన సమస్యలు తలెత్తకుండా ప్రజలు క్షణికావేశాలకు లోనవకుండా పెద్ద మనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిపి, లోక్ అదాలత్ మెంబర్లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఓ బృహత్తర కార్యక్రమం

– కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన – అన్నమయ్య జిల్లా నోడల్ అధికారి ధనలక్ష్మి వెల్లడి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఓ బృహత్తర కార్యక్రమమని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అన్నమయ్య జిల్లా నోడల్ అధికారి ధనలక్ష్మి పేర్కొన్నారు.వికసిత్ భారత్‌సంకల్ప యాత్రను శుక్ర,శనివారాల్లో మదనపల్లి మండలం వైయస్ఆర్ కాలనీ, మాలేపాడు, పెంచుపాడు, బొమ్మనచెరువు గ్రామ పంచాయతీలలో నిర్వహిం చారు.ఈ రథానికి వికసిత్ భారత్‌సంకల్పయాత్ర జిల్లా నోడల్ అధికారి ధనలక్ష్మి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్ మండల స్థాయి అధికారులు,గ్రామ సచివాలయ సిబ్బంది,బిజెపి నాయకులు,ప్రజాప్రతినిధులుప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వాగత కమిటీ వారిచే ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారిణి ధనలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై దేశవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత సంకల్ప యాత్ర కార్యక్రమానికి కేంద్రం శ్రీకారం చుట్టింద న్నారు.ఇందులో భాగంగా ప్రత్యేక వాహనంపై ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రదర్శించడం జరుగుతుంద న్నారు.ప్రజలంతా కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకుని వాటి లబ్ధిని పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్,ఎంపీటీసీ ఈశ్వరి మరియు మండలంలోని అన్ని శాఖల అధికా రులు,





ప్రజలు,ప్రజాప్రతినిధులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశాన్ని 2047 సంవత్సరానికి ప్రపంచంలో నే అగ్రగామి దేశంగా నిలపాలనే ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చిన సందేశాన్ని,ప్రతిజ్ఞను కార్యక్ర మంలో పాల్గొన్న అందరూ సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. తమతమ శాఖల ద్వారా కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నది ఆయా శాఖలకు చెందిన అధికారులు ప్రజలకు వివరించారు.ఇదే క్రమంలో ఉజ్వల పథకం క్రింద గ్యాస్ స్టవ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన వారికి బహుమతులు అందచేశారు.పోషణ అభయన్ లో భాగంగా ఐసీడీఎస్ న్యూట్రిషన్ స్టాల్ ఏర్పాటు చేశారు.వైద్యశాఖచే మెడికల్ క్యాంపు, ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ చేయడం జరిగింది.సతత్ కృషి ఆక్టివిటీలో భాగంగా వ్యవ సాయంలో డ్రోన్ పై విధానాన్ని రైతులకు చుపడం జరిగింది.మై భారత్ వాలంటీర్ రిజిస్ట్రేషనులో భాగంగా గ్రామ వాలంటీర్లకు, యువతను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.బిజెపి పార్టీ అన్న మయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ మరియు అభివృద్ధి పథకాలను ప్రజలకు అంది స్తోందని వివరిం చారు.ఆయా పథకాలను గురించి నేరుగా ప్రజలకు అవగాహన కల్పించి తద్వారా సద్వినియోగం చేసుకునేలా చైతన్యపరచు తున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఒ ఎ.సుజాత, మండలవ్యవసాయఅధికారి నాగప్రసాద్, ఈఓఆర్డీ వెంకటసుబ్బయ్య,బిజెపి జిల్లా కార్యదర్శులు ఆకుల కృష్ణమూర్తి,ఎల్లంపల్లి ప్రశాంత్,అసెంబ్లీ కన్వీనర్ పత్తి భగవాన్,రూరల్ మండల అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్,బాలసుబ్రహ్మణ్యం యాదవ్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రా క్రీడల సామాగ్రి పంపిణీ

ఇంచార్జ్ ఎంపీడీఓ పులిరామ్ సింగ్



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం మండలంలో ఆడు దాం ఆంధ్రా క్రీడలకు సంభం దించిన సామాగ్రిని ఆయా సచివాలయాలకు శనివారం పంపిణీ చేసినట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ పులిరామ్ సింగ్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం ఎంపీడీఓ కార్యా లయంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేది నుండి ఆడుదాం ఆంధ్రా క్రీడలు జరుగుతాయాన్నారు. మండలంలో 10 సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో క్రీడా కారులు పాల్గొంటారన్నారు. మహిళలు, పురుషులు రిజిస్ట్రేషన్ చేసుకున్న కబడ్డీ, క్రికెట్, బ్యాట్మెంటెన్, వాలీబాల్ ఆటలకు సంభందించిన సామాగ్రిని సచివాలయాలకు పంపిణీ చేశామని ఆయన తెలిపారు.

## పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్యా యత్నం




**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాలతో మహిళ పురుగులమందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన తంబళ్ళపల్లిలోచోటుచేసు కుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలమేరకు మం డలంలోని యిట్నేనివారి పల్లి కి చెందిన రమణ భార్య భాగ్యమ్మ (50) వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నారు. శనివారం సాయంత్రం కుటుంబ కలహాలు అవ్వడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబీకులు 108 ద్వారా మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. ఘటనపై తంబళ్లపల్లె ఎస్సై లోకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## లంకమల అభయారణ్యంలో కూంబింగ్

సిద్దవటం రేంజర్ కళావతి

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** సిద్దవటం రేంజ్ లోని లంకమల అభయారణ్యంలో కడపడిఎఫ్ఓఆదేశాల మేరకు శనివారం కూంబింగ్ నిర్వహించినట్లు రేంజర్ కళావతితెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ కొండూరు, రోళ్లబోడు, సిద్దవటం, గొల్లపల్లి, మద్దూరు బీటులలోముఖ్యమైనరస్తాలు,కాలిబాటలు,వాటర్‌పాయింట్స్ ప్రదేశాల్లో కూంబి ంగ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, సెక్షన్అధికారిసురేష్ బాబు,ఫారెస్ట్ బీటు అధికారి విశ్వనాథ్ రెడ్డి, కలివికోడి, బంగ్లాబావి బేస్ క్యాంపు సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

– సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆయన మాట్లాడుతూ రైతులు, పేదలు,కార్మికులు, సామాన్య ప్రజల సమస్త ప్రయోజనాలను నరేంద్ర మోడి ప్రభుత్వం కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తు న్నట్టు వారు తెలిపారు. బ్యాంకులలోని లక్షల కోట్ల రూపాయలను కార్పొరేట్లకు ఉదారంగా అంద జేస్తూ, ఈ 9 సంవత్సరాల కాలంలో దాదాపు రూ.12 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ పేరుతో రుణమాఫీ చేసిందని చెప్పారు. వ్యవసాయ సంక్షోభం ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకు పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల రుణాలు మాఫీ చేయడానికి మోడీ,జగన్ ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేయడం కాదు.... రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఓడరేవులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ సంస్థలు, రైల్వే, బొగ్గు గనులు, చివరకు ఆదివాసి, గిరిజనుల అటవీ భూములపై హక్కులను హరిస్తూ తాజాగా అటవీ చట్టానికి సవరణ పాస్ చేసిందని విమర్శించారు. ఈ చర్యలన్నీ కార్పొరేట్లకు ప్రత్యేకంగా మోడి మానస పుత్రుడు గౌతమ్ అదానీని ప్రపంచ కుబేరులలో మొదటి స్థానానికి చేర్చేందుకు దోహదపడ్డా యన్నారు. సామాన్య ప్రజలపైన పన్నుల భారాన్ని పెంచుతూ, కార్పొరేట్లకు ఐ.టి.,ఎక్సైజ్, కస్టమ్స్, కార్పొరేట్ టాక్స్ ల పైన లక్షలాది కోట్ల రూపాయల రాయితీలను ఇస్తున్నదని అన్నారు. మరోవైపు కార్మికుల హక్కులను హరిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందన్నారు. ఫలితంగా బలహీన వర్గాల ప్రజల ఉపాధికి నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు లాభాలు పెంచి ప్రజల సంపదలు లూటీ చేస్తున్న కార్పొరేట్లను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు పై దుర్మార్గంగా వ్యవహరి స్తున్నాది అన్నారు. విభజన చట్టంలో స్పష్టంగా రాష్ట్రానికి కడప ఉక్కును చట్టబద్ధంగా కేటాయిం చినా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం కడప ఉక్కును ఏర్పాటు చేయడంలోనిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాది అన్నారు. కడప ఉక్కు ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అన్నారు. విద్యార్థి,యువతకు సంజీవని లాంటిదన్నారు. ఉద్యోగ ఉపాధి పరిశ్రమ కడప ఉక్కు ద్వారానే ఇక్కడి యువతకు సాధ్యం అన్నారు.పార్లమెంటు సాక్షిగా నిస్సిగ్గుగా కడప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సాధ్యం కాదని కేంద్రం చెప్పడం ఘోరం అన్నారు.కానీ పార్లమెంటులో మన ఎంపి లు దీని పై ఖండించకపోవడం మరింత దారుణం అన్నారు.రాష్ట్రంలోని వైఎస్ఆర్‌పీ,టీడీపీ పార్టీలు కడప ఉక్కు పై స్పష్టమైన వైఖరి తెలపాలి అన్నారు. అలా కాకుండా ఓటు బ్యాంకు రాజకీయంగా కడప ఉక్కును వాడుకుంటే మాత్రం ఇక్కడి ప్రజలలో చరిత్రహీనులుగానిలిచి పోతార న్నారు. పార్లమెం టులో కేంద్రాన్ని నిలదీయాలి అన్నారు. కడప ఉక్కు కోసం ఎంపి లు రాజీనామా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు మనోహర్ , నూతన సీపీఎం పార్టీ కమిటీ సభ్యుల ను ఎన్నుకోవడం జరిగింది.నూతన టౌన్ కమిటీఎన్నిక:– పార్టీ పట్టణ కార్యదర్శి గోపాలదాస్. ఏసుదాస్, దాసరి.విజయ్ కుమార్, వినయ్ కుమార్ భాగ్యమ్మ నరేంద్ర, హుస్సేన్ వలి లను ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి పార్టీ సభ్యులు,దివాకర్ ,కమల్ భాష ఆదాము , ప్రభాకర్ ,దస్తగిరి, హాజీ వలి, తదితరులు పాల్గొన్నారు

# ఆలయ స్థలాన్ని ఆక్రమించుకుంటున్న వైసీపీ నాయకులు

వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులు – బోయినపల్లి గ్రామస్తులు బత్యాలకు ఫిర్యాదు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం బోయనపల్లె గ్రామంలో శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయ నిర్వహణ కోసం గతంలో కేటాయించిన స్థలాన్ని ఎమ్మెల్యే అండదండలతో కొందరు వైసీపీ నాయకులు ఆక్రమిస్తుండగా సమస్యను పరిష్కరించి గ్రామస్తుల కోరిక మేరకు ఆలయానికి ఆ స్థలాన్ని కేటాయించాల్సిన అధికారులు కూడా ఎమ్మెల్యే ఒత్తిడిలకు భయపడి ఆలయ భూములు ఆక్రమిస్తున్న వైసిపి నాయకులకే వత్తాసు పలుకుతున్నారని బోయినపల్లి గ్రామస్తులు ముకుమ్మడిగా శనివారం నాడు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడుకి ఫిర్యాదు చేశారు.ఆనంతరం బత్యాలని బోయినపల్లి గ్రామానికి ఆహ్వానించి వైసిపి నాయకులు ఆక్రమిస్తున్న ఆలయ భూమిని చూపించారు. గత 40 సంవత్సరాల క్రితం బోయినపల్లి గ్రామం లేఅవుట్ ఏర్పాటు చేస్తున్న సమయంలో దేవాలయం కోసం గ్రామ పెద్దలు కొన్ని ప్లాట్స్ ను ఖాళీగా ఉంచడం జరిగింద న్నారు.ఇప్పుడు గ్రామ పెద్దలు, ప్రజలు సదరు స్థలంలో ఆలయ దీప ధూప నైవేద్యాలు కోసం ఒక ప్రత్యేక గదిని నిర్మాణం చేపడతా ఉంటే నిర్మాణం ఆపేయాలని రెవెన్యూ సిబ్బంది అడ్డు తగులుతున్నారని బత్యాల దృష్టికి తీసుకొ చ్చారు.గ్రామంలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే గ్రామ ప్రజలు కలెక్టర్,ఆర్డీఓ,తాహసిల్దార్ కు పలుమార్లు విన్నవించినా పట్టించుకునే అధికారి లేదని ప్రజల ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు మా కుల దేవస్థానం నిర్వహణ కోసం కట్టడం నిర్మిస్తా ఉంటే అధికారులు అడ్డుకోవడం ఎంత వరకు సబబు అని వేదన వ్యక్తం చేశారు. తక్షణం ఈ విషయాన్ని రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఈ స్థలాన్ని దేవాలయానికి చెందే విదంగా చర్యలు చేపట్టాలని బత్యాలకు విన్నవించారు. ఇందుకు స్పందించిన బత్యాల తప్పకుండా ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని బోయినపల్లి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా అయ్యప్ప గ్రామోత్సవం

**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కార్తీక మాసంలో మాలాధారణచేసిన స్వామివారి భక్తులు పడి పూజలు, మండల పూజలు, గ్రామోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో హరిహర సుతుడు అయ్యప్ప స్వామి వారి గ్రామోత్సవం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, దాతల సహకారంతో 2000 మందికి పైగా అన్నప్రాసదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద శేషన్న కలంలో ఏర్పాటుచేసిన అరటి బెరడుతో చేసిన ఆలయాలు, దారి లో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణములు చూపారులను ఆకట్టుకున్నాయి. అనంతరం చెక్కభజనలు, కోలటాలు, డప్పుకళాకారులూ, కేరళ వాయిద్యాల సమూహముతో గ్రామోత్సవంలో పొడువునా బాలికలు దీపాలంకారాలతో నిర్వహిం చారు. ఈ కార్యక్రమం ఒక చిన్నపాటి తిరుణాలకు సహకరించిన కుల మతాలకు బేధాలు లేకుండా సహకరిచినవారందకి పేరుపేరునా గురు స్వాములు ప్రేమస్వామి, రంగస్వామి, ఈశ్వరయ్యస్వామి, సురేష్ స్వామి,పృధ్వి స్వామి, అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారణ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆటో కార్మికుల శ్రేయస్సుకై సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

– ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్




మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ఈపీఎఫ్, ఈఎస్ఐ,పెన్షన్లతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేవిధంగా ఈనెల 14వ తేదీన జరుగుతున్న మంత్రి వర్గ సమావేశంలో ప్రకటన చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. డిసెంబర్ 9వ తేదిన కర్నూలు నగరంలో జరిగిన ఆటో డ్రైవర్స్ %డ% వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జిల్లాల సదస్సులో సాంబశివ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో రంగం రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలు,నగరాలుగ్రామగ్రామాన విస్తరించిందని,ఈ రంగంలో లక్షలాది మంది ఆటో కుటుం బాలు ఆధారపడి జీవిస్తున్నాయన్నారు. ఆటో రంగాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా ఆటో డ్రైవర్ల ఓట్లు దండు కుంటున్న పాలకులు ఆటో డ్రైవర్ల కుటుంబాల అభివృద్ధికీ ఏమాత్రం ఉపయోగపడలేదన్నారు. అన్నమయ్య జిల్లాలో ఆటోలు కొనుగోలు చేయడానికి బ్యాంకుల ద్వారా షూరిటీ లేని రుణాలు ఇవ్వాలని,పోలీసులు ఈ–చలానాల పేరుతో ఇబ్బందులు పెట్టడం మానుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# మానవత ఆధ్వర్యంలో.. నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

– పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వేంపల్లె మేజర్ న్యూస్ :** నేడు ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో.. కిమ్స్ హాస్పిటల్ పర్యవేక్షణలో ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు మానవత ఛైర్మన్ బి.చక్రపాణి రెడ్డి తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా జిఆర్బిఎస్, బిపి, ఇసిజి, 2డిఎకో పరిక్షలతో పాటు అవసరమ్మైన మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. గుండె సంబంధింత సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఈ ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఫోన్. 9642757744నెంబర్‌ద్వారాఎన్రాల్మెంట్‌నమోదుచేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు శ్రీచైతన్య పాఠశాల ఆవరణలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలోసహాయఛైర్మన్‌కావలిక్రిష్ణతేజ,అధ్యక్షుడు చల్లా బాలాజీ,కోశాధికారిశ్రావణ్‌కుమార్‌తదితరమానవతప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులు కాజీపేటలో ఆపాలి

**కడప మేజర్ న్యూస్ :** కడప నగరంలో 9వ జడ్పీ సమావేశంలో కరీముల్లా మాట్లాడుతూ మన కాజీపేట మండలం లో ఆర్టీసీ బస్సులు రాత్రి 7 గంటల వరకే వస్తాయి తర్వాత బైపాస్ నుండి వెళ్ళిపోతున్నాయని జడ్పీ సమావేశంలో కలెక్టర్ ని వివరించడం జరిగింది కలెక్టర్ ఈ సమస్య విని అప్పటికప్పుడే ఆర్టీసీ ఆర్ఎం కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

# అనాధ వృద్దురాలికి అంత్యక్రియలు



**యర్రగ్గుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బాలాజీ నిరాశ్రాయుల వసతి గృహంలో ఆశ్రయం పొందే రత్నమ్మ (68)గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపతు శుక్రవారం ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిదని ఎన్జీవో ఎల్జిబిత్ రాణి తెలిపారు. మృతిరాలికి నా అనుకొనే బంధువులు లేక పోవడంతో ఆశ్రమంలో వుండేదని, విచారించిన పిదప దూరపు బంధువులు ఉన్నారనితెలుసుకొని వారికి సమాచారం అందించిన ఆమె దూరపు బంధువులు మాకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు ప్రొద్దుటూరులోని మే ఐ హెల్ప్ ఫౌండేషన్‌కు సమాచారం అందించడంతో శనివారం మే ఐ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించామని ఎన్జీవో ఎలిజిబెత్ రాణి తెలిపారు. బిఆర్డిఎస్ స్వచ్ఛంద సంస్థ యర్రగుంట్ల వారి సహాయం కి కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఒక్క అన్నదానం మాత్రం కడుపు నిండా భోజనం చేస్తే చాలు అంటారు. అందుకే అన్నదానం కన్నా గొప్ప దైవకార్యం లేదని అనడం సందేహం లేదని చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. స్థానిక పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లో పాత బస్టాండ్ వద్ద, రెండు తెలుగు రాష్ట్రాల బి సి నాయకులు , ప్రొద్దుటూరు కృష్ణలయ కమిటీ చైర్మన్, కడప జిల్లా షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మధ్యాహ్నం, దాదాపు వెయ్యి మందికి పైన మంచి రుచికరమైన భోజనాన్ని ప్రజలకు అన్నప్రసాదం చేస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమం కొన్ని సంవత్సరాలుగా చల్లా రాజగోపాల్ తన సొంత నిధులతో ఈ అన్నదాన, తదితర కార్యక్రమాలు జరుగుచున్నవి.

# నిజాయితీ చాటుకున్న యువకుడు బొజ్జ ప్రదీప్




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల గిరినగర్‌కి చెందిన బొజ్జ ప్రదీప్(బాబీ) కోటక్ బ్యాంక్ మేనేజర్ బ్యాంకు ఖాతాకు 20,000/–తెలియని ఖాతా నుండీ జమ అవ్వడం జరిగింది .వారికి తెలియని ఖాతాలో నుండీ జరిగిన బదిలీ తమకు చెందిన సొమ్ము కాదు అని నిర్ణయించుకొని పోరుమామిళ్లపోలీస్‌స్టేషన్‌లోఎస్సై మల్లికార్జునకి అప్పగించడం జరిగింది. పొట్టిపోగు జాన్సన్, ముండ్లపాటి సందీప్, బొజ్జ బాబు, దాసరిపల్లి చిన్నప్ప, ఎం.పుల్లయ్య, బి. కిరణ్ లను పోలీస్ వారు వీరిని అభినందించారు.

## అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవంద

# సమావేశం అవినీతిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కె.శ్రీనివాసులు




**బద్వేలు మేజర్‌న్యూస్:** అవినీతిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కె.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈరోజు అవినీతి అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా స్థానిక సుందరయ్య భవనం నందు ప్రజాసంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ అవినీతి అభివృద్ధికి పెనుభూతం లాంటిది అవినీతి లేని దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని ప్రస్తుతం భారతదేశం లో అవినీతి పెరిగిపోతున్నది ప్రజలు అవినీతిలో కూరకు పోయారు అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నిజాయితీగా అంకితభావంతో కృషిచేసి దేశ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు పాలకులు ఓటర్లను అవినీతిపరులుగా తయారుచేసి దేశ అభివృద్ధి నిరుద్యోగులుగా తయారయ్యారు లంచం లేకుండా పేద ప్రజలు పనులు చేయని కొందరు ప్రభుత్వ అధికారులు ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులు ఎక్కువవుతున్నారు కనీసం ప్రాజెక్టు నిర్మాణంలో పేద ప్రజల ఉచిత నిత్యవసర వస్తువుల సరఫరాలో కూడా అవినీతి రాజ్యమేలుతుందని అవినీతి నిర్మూలనకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను చేసి అమలు చేయాలని అమలు చేసిన తర్వాత అవినీతికి పాల్పడాలంటే కఠినమైన శిక్షలు ఉండాలని అలా ప్రభుత్వాలు అమలు చేసిన తర్వాతనే ప్రజలను చేతనవంతులుగా చేసి అవినీతి లేని సమాజాన్ని స్థాపించాలని అవినీతి లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియంచిన్ని పట్టణ నాయకులు ఆంజనేయులు, సురేంద్ర,బాలగురయ్యా, సిఐటియు నాయకులు రాజగోపాల్,గంప సుబ్బరాయుడు, మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అనంతమ్మ, రత్తమ్మ,పట్టణ నాయకులు కోటపాటి సంటయ్య, మోక్షమ్మ,మస్తాన్ బీ,కత్తినాగమ్మ కత్తిరవణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# 49వ సారి రక్తదానం చేసిన సంఘసేవకుడు డా.సయ్యద్ అహ్మద్



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** హైదరాబాద్ నగరం నందు ఒక క్యాన్సర్ పేషెంట్ కు అత్యవసరంగా ప్లేట్లెట్స్ అవసరం కాగా ప్రముఖ సంఘ సేవకుడు డా. సయ్యద్ అహ్మద్ స్వయంగా హైదరాబాద్ నందు గల బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు వెళ్లి ప్లేట్లెట్స్ దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ ప్రతి మూడు నెలలు ఓసారి ఖచ్చితంగా రక్తదానం, ప్రతి 15 రోజులకొకసారి రక్త కణాల. ప్లేట్లెట్స్. దానం చేస్తానని, దాని మూలంగా ఆరోగ్యం బాగా మెరుగ్గా ఉంటుందని, రక్తంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ సమంగా ఉంటాయని పేర్కొన్నారు. యువకులు రక్తదానం చేయడానికి భయం, అపోహలు వీడి ముందుకు రావాలని, దాని మూలంగా రక్త కొరత లేని సమాజంనిర్మించగలమనిఆయనపేర్కొన్నారు. దయచేసి యువకులందరూ రక్తదానం చేస్తే అనారోగ్యం పాలవుతారు అనే భయాన్ని వదిలేసి నిశ్చింతంగా వచ్చి రక్తదానం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజా సమస్యల పరిష్కారము కోసమే పాదయాత్ర టిడిపి నియోజకవర్గ యువ నేత రితీష్ రెడ్డి పిలుపు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పాదయాత్ర చేపట్టామని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ యువ నాయకులు రితేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. శనివారం మూడవ రోజు కడపజిల్లా కలసపాడు మండలం చింతలపల్లే గ్రామం నుండి రితిష్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రకు గ్రామ గ్రామాన ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తోందన్నారు. బద్వేలు నియోజకవర్గం ఏడుమండలాల్లో ఉన్న ప్రజలు, పార్టీ మీద అభిమానంతో కదలివచ్చి తనతో పాటుపాదయాత్రలో పాల్గొం టున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను తీర్చేందుకు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాల్సినబాధ్యత మీ అందరిపై ఉందని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వం చేసిన ఆగడాల ను,దౌర్జన్య కాండలను తిప్పికొట్టేందుకే ప్రజలంతా ముందుకు రావాల న్నారు.వైస్సార్సీపి కి చెందిన నాయ కులు ఎక్కువ మంది ఉన్నారన్నారు. వారు పోరుమామిళ్ళ ప్రాంతంలో వేల ఎకరాల భూమి ఉందని,ఇక్కడ యువతకు ఉపాధి కల్పన కోసం స్కిల్ డెవలప్మెంట్ పరిశ్రమలు ఏర్పా టు చేయవచ్చు కదా అని ప్రశ్నించా రు. ఈకార్య క్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.రోశన్న,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు,ఇమామ్‌హుస్సేన్,సీతా బాలాజీ ,వెంకటసుబ్బయ్య నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, కలసపాడు మండల అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి,ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి, ప్రత్యేక సలహాదారుడు నాగేశ్వరరావు, తిరుపాల్రెడ్డి,తెల్లపాడు మాజీ డీలర్ రోషిరెడ్డి, మాజీ మండల బీసీ సెల్ అధ్యక్షుడ జయరాం,మండల టిడిపి నాయకులు సలీం, దుగ్గిరెడ్డి, కొండా రెడ్డి, భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, భద్రయ్య, స్వర్ణ ప్రభాకర్, చిన్నపరెడ్డి వెంకటరెడ్డి, చెన్నారెడ్డి పల్లెశేఖర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, లింగారెడ్డి పల్లి మస్తాన్, శేషయ్య, రంగారెడ్డి, పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వృద్ధా శ్రమంకు 5వేల రూపాయలు అందించిన పురం రామ్మూర్తి దంపతులు

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లాపీలేరు మండలం తెలుగుదేశంపార్టీ అనుబంధ సంఘం రాష్ట్ర బిసి సంఘం కార్యదర్శి పురం రామ్మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డెమ్మ దంపతుల మనవడు విష్ణుచక్రవర్తి పుట్టినరోజు సందర్భంగా శనివారం కొత్తపేటలో ఉండు శ్రీ లక్ష్మీ వృద్ధాశ్రమం కు అనాథలైన వృద్దుల అన్నదానంకోసం ఐదు వేలరూపాయలు అందజేశారు. దాంతో పాటు అక్కడున్న వృద్దులకు బ్రెడ్,చీనే పళ్ళ,మిఠాయిలు అందజేశారు. వృద్ధాశ్రమం నడుపుతున్న లక్ష్మీ మాట్లాడుతూ అనాథాలైన వృద్దులకు సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.పురం రామ్మూర్తి మనవడు విష్ణు చక్రవర్తి చేత వృద్దులకు బ్రెడ్, చీనే పళ్ళు అందజేశారు.వారందరు కలిసి విష్ణు చక్రవర్తి కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామ్మూర్తి రెడ్డెమ్మ, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# కరమల లక్ష్మమ్మ మృతికి రెడ్యం సంతాపం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, రావులపల్లె పంచాయతీ పాటిమీదపల్లె కు చెందిన శ్రీమతి కరమల లక్ష్మమ్మ (65) మృతి చెందింది. తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి లక్షుమ్మ స్వగృహం వద్ద శనివారం ఆమె మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు తెదేపా నేతలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం...

**కడప మేజర్ న్యూస్ :** కడప పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఇందులో ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష జిల్లా కలెక్టర్ విజయరామరాజు జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో జిల్లాలోని అనేక సమస్యలపై చర్చించి కొన్ని తీర్మానాలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మిగ్జామ్ తుఫాను వలన జరిగిన పంట నష్టాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులకు పంట నష్టం ప్రభుత్వం నుంచి ఇప్పించడం జరుగుతుందని రైతులు ఎవరు ఆందోళన పడవద్దని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల గురించి కూడా సమావేశంలో చర్చ జరిగి తీర్మానం చేయడం జరిగిందని వారు అన్నారు.

# భావనాఋషి బిందెసేవ మహోత్సవం

## ఆలయ సమీపంలో గ్రామోత్సవం



**ప్రొద్దుటూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** పద్మశాలీయుల కుల దైవం భద్రావతి దేవి సమేత భావన్నారాయణ స్వామి వారికి ప్రతి సంవత్సరం కార్తీక మాస చివరి వారంలో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రెండవ రోజు స్వామి వారి బింద సేవమహోత్సవంనిర్వహించారు. ముందుగా ఆలయ పూజ కార్యక్రమాలు, హెూమాలు నిర్వహించి దీక్షాదారులతో శ్రీరామ నగర్ లోని ఆలయం నుండి అగస్త్యేశ్వరాలయం వరకు చేరుకొని బింద లతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ నుండి ఆలయం వరకు పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం శ్రీరామ నగర్, హనుమాన్‌నగర్, మహేంద్ర నగర్ ప్రాంతాల్లో బిందెసేవ మహోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్గారపు శ్రీనివాసులు, వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.



# 5 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్...



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని అయ్యవారిపల్లి వద్ద పేకాట ఆడుతున్న 5 మందిని అరెస్టు చేసినట్లు ట్రైనీ డీఎస్పీ జి.ఎస్, ప్రశాంత్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు... శనివారం అయ్యవారిపల్లి వద్ద పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందు కున్న ట్రైన్ డీఎస్పీ ప్రశాంత్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరం పై దాడు లు చేశారు. 5 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి నుంచి రూ. 12,830 నగదుతో పాటు పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ ప్రశాంత్ తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నష్ట పోయిన ప్రతి రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి : రాజంపేట జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం లోని రాజంపేట మండలం లోని శేషమాంబా పురం పంచాయితీ బాలిరెడ్డి పల్లె లో మిగ్ జాం తుఫాన్ కారణంగా పంట చేతికి వచ్చే సమయానికి ఏకధాటిగా కురిసిన వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి కంటితుడుపు చర్యలు కాకుండా నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరహారం చెల్లించాలని జనసేన పార్టీతరపున యల్లటూరు శ్రీనివాసరాజు తెలియజేశారు.ఈ సందర్భంగా యల్లటూరుశ్రీనివాసరాజు రైతులతో మాట్లాడుతూ రైతుల పక్షాన జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని జనసేనపార్టీనాయకులుయల్లటూరు శ్రీనివాస రాజు తెలియజేసారు ఈ కార్యక్రమంలో స్థానిక రైతులుజి.నరసింహ రాజు,రాజేష్ వర్మ, పి శ్రీను, సుబ్రహ్మణ్యం రాజు,రవీంద్ర ,వెంకటరామ రాజు,సుబ్బలక్ష్మమ్మ, రామచంద్రయ్య, శ్రీను,సుబ్బరామ రాజు, జి.నారా యణ, రాజంపేట జనసేన నాయకులు మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు ఆకుల చలపతి పివిఆర్ కుమార్ చిట్టే భాస్కర్ మౌలా తదితరులు పాల్గొన్నారు

# భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని ఓ మహిళ విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. శనివారం సాయంత్రం మదనపల్లిలో జరిగిన ఘటనపై తాలూకా పోలీసుల కథనం.. వాల్మీకిపురం మండలం, తోట వీధికి చెందిన రియాజ్ తన భార్య రెహనాను మోసం చేసి ఇటీవల కొత్తగా మరో పెళ్లి చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న రెహనా మదనపల్లిలోని కొత్త ఇండ్లకు చేరుకుని భర్తను నిలదీయడంతో అతను కొట్టి మందలించాడు. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన రెహానా పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. స్థానికులు గమనించి బాధ్యతరాలని చికితుల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

# వచ్చే 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఎవరు ఆపలేరు..



**కడప మేజర్ న్యూస్ :** వి ఎస్ అమీర్ బాబు, అల్లంఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, దుర్గాప్రసాద్,మన్మోహన్ రెడ్డి టిడిపి కార్పొరేటర్ ఉమాదేవికడప నగర ఉపాధ్యక్షులు, 15 వడివిజన్ ఇన్చార్జ్ కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కడప నియోజకవర్గపు మాజీ ఇంచార్జ్ అమీర్ బాబు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలం ఖాన్ పల్లి లక్ష్మి రెడ్డి టిడిపి నాయకులు దుర్గ ప్రసాద్ సింగల్ విండో మాజీ అధ్యక్షులు మన్మోహన్ రెడ్డి 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి లు హాజరై మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మోగిస్తున్నట్లు ప్రజలు ఎక్కడ చూసినా తొండపు తండాలుగా ఉచితంగా వచ్చి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు మినీ మహానాడులో ఇచ్చిన మేనిఫెస్టోలో మహిళలకు వృద్ధులకు అందరికి ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ప్రజల ఉదయాన్నే అతుక్కునేలా ఉందన్నారు చంద్రబాబుపై ఎన్ని కేసులు పెట్టిన ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారన్నారు తప్పుడు కేసులు నమోదు చేసినప్పటికీ నిర్బంధించాలను కోవడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, కడప నగర ఉపాధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి ,మాజీ వార్డు నంబర్ జయరాం రెడ్డి, 42 వ డివిజన్ ఇంచార్జ్ అంబవరం రామాంజనేయరెడ్డి, 43 డివిజన్ ఇంచార్జ్ అరవ శివకుమార్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోవల కుంట్ల శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ పిచ్చయ్య, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ , 47 వడివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య ,39 వ డివిజన్ నాయకులు ఇలియాస్, గౌస్ పీరు, ఉక్కాయ పల్లె రాజన్న యాదవ్ ,మురళి యాదవ్, నీటి సంఘం మాజీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, రవి శంకర్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, 6 వ డివిజన్ కొండాయ పల్లె తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిళ్ళ శివ, ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, శేషయ్య నాయుడు, ఎన్టీఆర్ వీరాభిమాని రామానాయుడు, రామసుబ్బయ్య నాయుడు ,11 వ డివిజన్ ఇంచార్జ్ దేరంగుల శివ ,ముస్లిం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి నజీర్, తెలుగు యువత కడప నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి,మహిళా నాయకురాలు బీదోళ్ళ స్వర్ణలత, తాటగిరి నిర్మల , చిప్పగిరి మీనాక్షి,మల్లేశ్వరి , అరుణ, అమరావతి, 15 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ యువకులు వెంకటేష్, మనోహర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, పల్లె సుధాకర్ రెడ్డి, చెర్లోపల్లె వెంకటసుబ్బయ్య, చర్లో పల్లె ప్రసాదు, ఈశ్వరయ్య, గోవిందు, ఈశ్వర్ నాయక్, నాగయ్య, సుబ్బారెడ్డి, అంకయ్య, దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, రామిరెడ్డి, చాన్ బాషా, నారాయణ, మద్దిలేటి, శివ, ఆంజనేయులు, సుధాకర్,సుందరయ్య,మాజీ ఎంపీటీసీ కుమారుడు మురళీమోహన్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, నరేష్, సంజీవులు, రాజారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రాజమండ్రి వెంకటేష్, లక్ష్మీనారాయణ,రాజాయాదవ్,మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, సావిత్రి, నాగమ్మ, వెంకటలక్ష్మి, ఓబులమ్మ, మరియమ్మ, గోపాలమ్మ, పావని, రాములమ్మ, అంజలి దేవి, విజయలక్ష్మి, రాజమ్మ, అనురాధ, గాయత్రి, చాముండేశ్వరి, అంజనమ్మ, లీలావతి,రాజ్యలక్ష్మి,శాంతి కుమారి, సుబ్బలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర అనుబంధ సంఘాల అధ్యక్షులు ,క్లస్టర్లు,యూనిట్,డివిజన్ ఇన్చార్జులు వార్డు అధ్యక్షులు నగర నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# జాతీయ లోక్ అదాలతో ఒక వెయ్యి 114 కేసులు పరిష్కారం

## రాజి కేసులతో మూడు కోట్ల 16 లక్షలు బాధితులకు పరిహారం అందజేత



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ అదాలతో ఒక వెయ్యి 114 కేసులు పరిష్కారం అయినట్లు మదనపల్లి మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, మరియు రెండవ అదనపు జిల్లా జడ్జి బి అబ్రహం తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మీడియాతో మాట్లాడుతూ.. జాతీయ అదాల సందర్భంగా స్థానిక కోర్టుల సముదాయంలో మొత్తం నాలుగు బెంచీలలో రాజి కాబడిన మొత్తం ఒక వెయ్యి 114 అన్నిరకాల కేసులను పరిష్కరించామని చెప్పారు. రాజీవ్ కాదగ్గ కేసులను పరిష్కరించడం వల్ల బాధితులకు మూడు కోట్ల 16 లక్షలు పరిహారం అందిందని పేర్కొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన కోసం జాబ్ మేళా




**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని మాధవరం-1 గ్రామ శివారులో ఉన్న శ్రీ కనకదుర్గ కళ్యాణ మండపంలో శనివారం ఏఐఎల్ డిక్షన్ టెక్నాలజిస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పన కోసం జాబ్ మేళాను నిర్వహించి ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు ఏఐఎల్ డిక్స్ కిరణ్ సర్వీసెస్ మేనేజర్ వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. వైఎస్ఆర్ ఈఎంసీ కడవ కొప్పర్తి ఎలక్ట్రానిక్ కంపెనీ, ఏఐఎల్ డిక్షన్ టెక్నాలజిస్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో మహిళల పురుషుల కొరకు సీసీ కెమెరాల తయారీ విభాగంలో ఇంటర్వ్యూలు జరిగాయనిసిద్ధవటం,ఒంటిమిట్ట మండలాలకు చెందిన 265 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరైయ్యారన్నారు. ఎమ్మెల్యే మేడామల్లికార్జునరెడ్డి తన నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏపీఐఐసీ అడ్వైజర్ రాజోలి వీరారెడ్డితో సంప్రదించి ఇక్కడ జాబ్ మేళానిర్వహించిఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపి సిద్దవటంమండలకన్వీనర్ సింగం నీలకంఠారెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏకుల రాజేశ్వరరెడ్డి, స్థానిక సర్పంచ్ మేరువ బాలాజీ, వైఎస్సార్సీపీ నాయకులు కే.వి. సుబ్బయ్య, తుర్రా ప్రతాప్, రావుల సుబ్బారెడ్డి, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.